జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 19 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 224 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 05:59 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గతాన్ని మరచి మాట్లాడొద్దు

### పాక్‌కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక

లక్నో,అక్టోబర్18(ప్రజాజ్యోతి): పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితే చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది

మిగతా1 2లో..

## బీహార్‌లో కూటమికి జెఎంఎం ఝలక్

### ఒంటరిగా పోటీ చేయబోతున్నట్లు వెల్లడి

పాట్నా,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ విపక్ష మహాకూటమి కి జార్ఖాండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సారథ్యంలోని జార్ఖాండ్ ముక్తి మోర్చా గట్టి షాక్

మిగతా 2లో..



# తల్లిదండ్రుల కోసం త్వరలోనే చట్టం

- తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు
- త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం
- ఉద్యోగుల జీతాల్లో కోతవిధించి వారికి అందచేస్తాం
- త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ
- తెలంగాణ రైజింగ్‌లో మీరు భాగస్వాములు కండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- గ్రూప్-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందజేత

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో

మిగతా 2లో..



# ప్రశాంతంగా బీసీ బంద్

- ర్యాలీలు, రాస్తారోకోతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
- పాల్గొనని బీఆర్ఎస్, బీజేపీ ముఖ్య నేతలు
- అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి.

మిగతా 2లో..

## బీసీ బిల్లుకోసం త్వరలో మోడీని కలుస్తాం

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

బిజెపి ద్వంద్వ నీతిని వీడాలి

బీసీ బిల్లు ఆమోదంపై స్పష్టత ఇవ్వాలి

మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): బీసీ బంద్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అంబర్‌పేట్ చౌరస్తా దగ్గర నిర్వహించిన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని తెలిపారు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు.

మిగతా 2లో..

## కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

### బీసీ రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు.

మిగతా 2లో..

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సీఎం రేవంత్ హెచ్చరిక.. సూచన

హైదరాబాద్,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు.

మిగతా 2లో..

## తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

### బంద్‌లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి

మిగతా 2లో..



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

### అనుకున్నదాన్ని మించి ప్రజలకు మేలు

### మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

న్యూఢిల్లీ,అక్టోబర్18(ప్రజాజ్యోతి): ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన

మిగతా 12లో..



# ఆఫ్ఘన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడి..

### ముగ్గురు ఆఫ్ఘన్ క్రికెటర్ల మృతి

### మరో ఐదుగురు పౌరులు మృతి

### ఐసీసీ, బీసీసీఐ సంతాపం



పక్తికా ప్రావిన్స్,అక్టోబర్18 : ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో ముగ్గురు దేశవాళీ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తూర్పు పక్తికా ప్రావిన్స్‌లో చోటుచేసుకున్నట్లు ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) అధికారికంగా ధ్రువీకరించింది. ఈ దాడిలో కబీర్, సిబ్ఘతుల్లా, హరూన్ అనే ముగ్గురు క్రికెటర్లతో పాటు మరో ఐదుగురు సాధారణ పౌరులు కూడా మరణించినట్లు ఏసీబీ తెలిపింది. వివరాల్లోకి వెళితే... వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంకతో జరగనున్న ట్రై-సిరీస్‌లో పాల్గొనేందుకు ఈ ఆటగాళ్లు ఉర్గున్ నుంచి షరానాకు ప్రయాణమయ్యారు. అనంతరం తమ స్వస్థలం ఉర్గున్‌కు తిరిగి వచ్చిన తర్వాత, వారు ఒక చోట

మిగతా 2లో..



# పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో బండి పర్యటన

### సరిహద్దు గ్రామాల్లో వరదబాధితులకు పరామర్శ

### వారిని ఆదుకుంటామని మంత్రి హామీ

చండీఘడ్,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం పంజాబ్ లోని అమృత్‌సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద ప్రభావితమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇదులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి, పశు సంపద నష్టం సంభవించింది. 10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు పంజాబ్ లో

మిగతా 12లో..

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### మంచిర్యాలకు చెందిన తల్లీకూతుళ్ల మృతి

మంచిర్యాల,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాలకు చెందిన తల్లి, కుమార్తె మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు పి.విఘ్నేష్‌కు.. స్రవంతి, తేజస్వి ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ వివాహాలు జరగ్గా.. వీరు అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విఘ్నేష్‌తో పాటు

## కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య

### నిండుగర్భిణిని గొడ్డలితో నరికి చంపిన మామ

కుమురం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. దహేగాం మండలంలో ఈ దారుణం చోటు చేసుకుంది. గెర్రె గ్రామంలో రాణి అనే 9 నెలల గర్భిణిని ఆమె మామ సత్యనారాయణ హత్య చేశాడు. గొడ్డలి, కత్తితో నరికి ప్రాణాలు తీశాడు. సత్యనారాయణ కుమారుడు శేఖర్ అదే గ్రామంలో

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్దరణ చేస్తాం

### సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి



పాట్నా,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## అప్పుల నరకాసురుడిని వధించడమే కర్తవ్యం!

తెలుగు రాష్ట్రాలను అప్పుల నరకాసురుడు వేధిస్తున్నాడు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. మనమంతా కలసికట్టుగా ఈ అప్పుల నరకాసరుడిని అంతమొందించాలి. వీడిని మనకు తగించిన రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ది చెప్పాలి. లేకుంటే మనమంతా కాళరాత్రిలో కాలం గడపాల్సి ఉ ంటుంది. ఉమ్మడిగా ఉన్న ఎపిలో లేనంత అవినీతి అక్రమాలు, విడిపోయాక విజృంభించాయి. ఏటా దీపావళి ఆనందాలు వెల్లివిరియాల్సిన చోట..అప్పుల అమావాస్య కమ్మకుంది. ప్రస్తుత, గత పాలకుల తీరు చూస్తే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుంచి బయటపడే మార్గం కనిపించడం లేదు. వరాల జల్లు కురిపించడం ద్వారా ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారంలోకి వచ్చాక చేతికి ఎముక లేదన్నట్లుగా ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి పెద్దమనిషి అడపదడపా హెచ్చిరిస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగని చేసిన అప్పులతో రాష్ట్రాలు బాగుపడ్డాయా అంటే అదీ లేదు. నెలనెలా జీతాలు ఇవ్వడం కూడా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిభకు గీటురాయిగా మారింది. అప్పులు చేయడంలో వెనుకబడకూడదని పాలక పార్టీలూ భావిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట డబ్బు పంచి పెట్టినంత మాత్రాన ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారా అంటే అదీ లేదు! ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రజలకు డబ్బు పంచుతున్నాయి. తాజాగా బీహార్ ఎన్నికలు కావచ్చు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కావచ్చు డబ్బు పందేరాలకు రెడీగా ఉన్నారు. ప్రజలుకూడా వచ్చిన కాడికి తీసుకోవాలన్న ధోరణిలో ఉన్నారు. అయితే డబ్బు తీసుకుంటున్న ప్రజలు మాత్రం తాము అనుకున్న వారికే ఓటు వేస్తున్నారు. ఈ డబ్బు పంపకం ఆగితే తప్ప మన ప్రజాసవామ్యం బాగుపడదు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలకు కూడా ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పడకపోతే తిప్పలు తప్పేలా లేవు. అలాగే పథకాలు పొందని ప్రజలు, పన్నులు చెల్లిస్తున్న వారు దీనిని నిలదీయక మానరు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత పన్నెండేళ్లుగా ఇదే సాగింది. భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఎలా అన్నది పక్కకు పోయింది. అపపులు చేసి పండగ చేస్తున్నారు. ప్రజలు కూడా అలవాటు పడ్డారు. ఓట్ల పండగ రావాలని కోరుకుంటున్నారు. ఈ పద్దతి మారకుంటే అభివృద్ధి అన్నది పక్కకు పోయి పంచడమే పాలన అనే పద్దతి పాకిపోతుంది. అలా జరగకుండా రాజకీయ పార్టీలను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవాలి. ప్రజలే చొరవ తీసుకొని హద్దులు మీరుతున్న సంక్షేమ పథకాల అమలుపై నిరసన గళం ఎత్తాలి. అప్పులతో ప్రజలకుపంచడంతో పాటు, పాలకులు కూడా సోకులు చేసుకుంటున్నారు. ఇలా ఎంతకాలం చేసిన ప్రజలకు అమావాస్య చీకట్లు తప్పవు. పాలకలుకు నిత్యదీపావళి కూడా తప్పదు. తాజా పరిస్థితులు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎంతకాలమీ అప్పుల జాతర అన్నది తెలియడం లేదు. లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకుపోతాయి!అప్పు చేయనిదే పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ రెండు రాష్టాల్లో కొనసాగుతోంది. ప్రభుత్వాల మాటలు మాత్రం కోటలు దాటు తున్నాయి. ఏదడిగినా లేదనకుండా హామీలు ఇచ్చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకేఈ దుస్థితి ఎందుకు వచ్చిందన్నది తెలుసుకోవాలి. ఎపి విభజన తరవాత కెసిఆర్, జగన్ చేసని నిర్వాకంతో ఇదంతా మొదలయ్యింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ఊరూరా ఊదరగొట్టారు. రాష్ట్రం రెవెన్యూ మిగులులో ఉందని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రూ.20 వేల కోట్లకు పైగా రెవెన్యూ లోటుతో ఏర్పడింది. 11 ఏళ్లు గడిచేసరికి ధనిక రాష్ట్రమైన తెలంగాణ కూడా అప్పుల కుప్పగా మారింది. అప్పు కోసం వెళితే దొంగను చూసినట్టు చూస్తున్నారని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాన్ని బయటపెట్టారు. తెలంగాణ పరువు తీస్తావా అని బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై కత్తులు దూస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే దుస్థితి ఉంది. జగన్ తనను తాను ఓ యువరాజుగా భావించి భీమిలి బీచ్ వద్ద ప్యాలెస్‌లు కట్టుకున్నారు. రాష్ట్రం అప్పులు పది లక్షల కోట్లు దాటాయి. అటు ధనిక రాష్ట్రం, ఇటు రెవెన్యూ లోటుతో ఏర్పడిన రాష్ట్రం కూడా కుదేలవడానికి కారణం ఇద్దరు నేతలే అని వేరుగా చెప్పనక్కర్లేదు. పలు పతకాల పేరుతో రాష్ట్రాలను లూటీ చేయించారు. ప్రజాధనాన్ని పప్పు బెల్లాల్లా పంచిపెట్టడంతో ఇప్పుడు దివాళకు చేరుకున్నాయి. దారుణం ఏమంటే సంక్షేమ పథకాలకు కూడా అప్పులు చేయవలసి వస్తోంది. వేలకోట్లు వడ్డీలుగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టడమే కాకుండా, భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లనే తెలుగునాట దుర్భర పరిస్థితి దాపురించింది. అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డమైన గడ్డి తింటాయనడానికి ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక దుస్తితి కారణంగా చెప్పు కోవాలి. ఇప్పుడు పాలకులు దీని నుంచి బయటపడకుండా మరీ అప్పులు చేసేస్తున్నారు. సంక్షేమం పేరిట అలవికాని పథకాలను ప్రకటిస్తూ తెలుగు రాష్ట్రాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువై అల్లాడుతున్నారు. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసి కూడా కొత్త పథకాల ప్రకటనలో పాలకపార్టీలు తగ్గేదేలే అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. ఉచితబస్సు, ఉచిత బియ్యం, ఉచితంగా వేల రూపాయల బదిలీలు ..వంటివన్నీచేస్తున్నారు. కానీ ఒక్క రోడ్డు గుంత పూడ్చడానికి మత్రం డబ్బులు ఉండడం లేదు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రేసు గుర్రాల్లా వదిలారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కోసం ప్రస్తుత రేవంత్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను కూడా ఎడా పెడా అమ్మేస్తున్నారు. అయినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతూనే ఉంది. రైతు రుణ మాఫీ కోసం దాదాపు పాతిక వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తీరువవల్ల కలిగిన ప్రయోజనం కూడా అంతంత మాత్రమే. జగన్ బాధపోయినా ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంక్షేమ పథకాల జాతర ఆగడం లేదు. తెలంగాణలో ప్రారంభమైన అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపసోపాలు పడుతున్నరు. 2 1ప్పుల నరకాసురుడిని మనమే కాల్చాలి. ప్రజలే ఇందుకు పూనుకోవాలి. పథకాల పేరుతో చేస్తున్న అప్పులపై ప్రశ్నించాలి. అప్పుడే మనకు నిజమైన దీపావళి అని గుర్తించాలి.

# ఆఫ్ఘన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడి..

మొదటిపేజీ తరువాయి..

సమావేశమైన సమయంలో ఈ వైమానిక దాడి జరిగినట్లు తెలుస్తోంది. "పాకిస్థాన్ ప్రభుత్వం జరిపిన ఈ పిరికిపంద చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఏసీబీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషాద ఘటనకు నిరసనగా, మరణించిన వారికి గౌరవ సూచకంగా పాకిస్థాన్‌తో జరగాల్సిన ట్రై-సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించింది. ఈ దాడిపై ఆఫ్ఘనిస్థాన్ టీ20 కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "సాధారణ పౌరులు, మహిళలు, చిన్నారులతో పాటు దేశం తరఫున ఆడాలని కలలు కంటున్న యువ క్రికెటర్లను పాక్ వైమానిక దాడుల్లో కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. అమాయకుల ప్రాణాలు బలిగొన్న నేపథ్యంలో, పాకిస్థాన్‌తో మ్యాచ్‌ల నుంచి వైదొలగాలన్న ఏసీబీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. మరో అంతర్జాతీయ ఆటగాడు మహమ్మద్ నబీ స్పందిస్తూ, "ఈ ఘటన కేవలం పక్తికాకు మాత్రమే కాదు, యావత్ ఆఫ్ఘన్ క్రికెట్ కుటుంబానికి తీరని విషాదం" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉండగానే పాకిస్థాన్ ఈ దాడులకు పాల్పడినట్లు ఆఫ్ఘన్ మీడియా ఆరోపిస్తోంది. ఉర్గున్, బర్మల్ జిల్లాల్లోని నివాస ప్రాంతాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని, దీనివల్ల భారీగా ప్రాణనష్టం సంభవించిందని కాబుల్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు దోహాలో చర్చలు ప్రారంభం కానున్న తరుణంలో ఈ దాడి జరగడం గమనార్హం. క్రీడాకారుల మృతి పట్ల భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఈ దారుణ ఘటనపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# తల్లిదండ్రుల కోసం త్వరలోనే చట్టం



మొదటిపేజీ తరువాయి..

వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదవిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ పక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

## బీసీ బిల్లుకోసం త్వరలో మోడీని కలుస్తాం

మొదటిపేజీ తరువాయి..

కుల సర్వే చేశాం. జీవో ఇచ్చాం. బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న భాజపాను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆమోదించినా ఎందుకు చట్టబద్ధత కల్పించరని అన్నారు. బిజెపి ఇక్కడ మద్దతు ఇస్తూ..కేంద్రంలో వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. ఈ ద్వంద్వనీతిని ప్రజలు నిలదీస్తారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బీసీ బంద్‌లో తెలంగాణ వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇందు కోసం కుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతిచ్చి.. కేంద్రంలో మాత్రం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. దీనిపై ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వాలన్నారు.

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్దతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# ప్రశాంతంగా బీసీ బంద్



బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ప్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే తాము వ్యతిరేకం కాదని చెబుతూ వస్తున్న పార్టీల చీఫ్ లు మాత్రం ఆందోళనల్లో పత్తా లేకుండా పోయారు. ఆర్ కృష్ణయ్య స్వయంగా అన్ని పార్టీల చీఫ్ లను కలిసి బంద్ కు మద్దతు కోరారు. అందరూ పూర్తి మద్దతు ప్రకటించారు. అయితే బంద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొనలేదు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు, బీజేఎల్పీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి కూడా ధర్నాల వైపు రాలేదు. దీంతో వీళ్లు ఎందుకు రాలేదనే చర్చ మొదలైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళనలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్యాంకు బంద్ పై బైఠాయించారు.

## తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

మొదటిపేజీ తరువాయి..

పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.

## కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు. గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి.

## గతాన్ని మరచి మాట్లాడొద్దు

మొదటిపేజీ తరువాయి..



పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉ న్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

## బీహార్‌లో కూటమికి జెఎంఎం ఝలక్

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చింది. తమ పార్టీ ఒంటరిగా బిహార్ ఎన్నికలకు వెళున్నట్టు ప్రకటించింది. విపక్ష మహాకూటిమిలో జేఎంఎం భాగస్వామ్య పార్టీగా ఉంది. మహాకూటమి సీట్ల పంపకాలపై చర్చలు కొలిక్కిరాని క్రమంలో జేఎంఎం ప్రకటన 'ఇండియా' కూటమికి, ముఖ్యంగా ఆర్జేడీకి గట్టిదెబ్బగా అంచనా వేస్తున్నారు. బిహార్‌లోని చకాయి, ధమ్‌దాహా, కటోరియా, పీర్‌పైంతీ, మనిహారి, జముయి సీట్లలో తాము అభర్థులను నిలబెట్టనున్నట్టు జేఎంఎం ప్రకటించింది. మొత్తం ఆరు సీట్లలో జేఎంఎం పోటీ చేయాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రతినిధి సుప్రియో భట్టాచార్య తెలిపారు. 2019లో జార్ఖండ్‌లో జరిగిన ఎన్నికల్లో ఆర్జేడీ, కాంగ్రెస్‌కు సపోర్ట్ చేసిందని, మంత్రివర్గంలో ఒకరికి చోటు కూడా ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఆ తర్వాత ఎన్నికల్లోనూ ఆర్జేడీ 6 సీట్లు జేఎంఎం ఇచ్చిందని, ఆర్జేడీ నుంచి గెలిచిన వ్యక్తి ప్రస్తుత క్యాబినెట్‌లో మంచి పొజిషన్‌లో కూడా ఉన్నారని చెప్పారు. ఈసారి బీహార్‌లోని చకాయి, ధమ్‌దాహా, కటోరియా, పీర్‌పైంతీ, మనిహారి, జముయిలో తమ అభ్యర్థులను నిలబెడతామని అన్నారు. బిహార్ ఎన్నికల్లో జార్ఖండ్‌కు సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో, ముఖ్యంగా గిరిజనులు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో పోటీ చేయడం ద్వారా మంచి ఫలితాలు రాబట్టాలని జేఎంఎం వ్యూహంగా ఉంది. ఈ క్రమంలో జేఎంఎం స్వతంత్రంగా పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయం మహాకూటమిపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే వేచిచూడాలి.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఆయన భార్య రమాదేవి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ జన్మదినం సందర్భంగా విఘ్నేష్‌తో పాటు రమాదేవి, తేజస్వి కారులో వెళ్లారు. శనివారం ఉదయం తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమాదేవి(55), తేజస్వి(30)మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు గాయపడినట్టు సమాచారం.ఈ వార్త తెలియడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

## కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య

మొదటిపేజీ తరువాయి..

ఎదురింట్లో ఉండే రాణిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు. వేర్వేరు కులాలు కావడంతో శేఖర్ తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదు. ఈ క్రమంలో కుటుంబంలో కలహాలు చెలరేగాయి. దీంతో శేఖర్, తన భార్యతో కలిసి అత్తవారింట్లోనే ఉంటున్నాడు. శనివారం అత్తమామలతోపాటు శేఖర్ అడవికి వెళ్లినట్లు తెలుసుకున్న సత్యనారాయణ.. ఎవరూ లేని సమయం చూసి.. రాణిని దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్టీ యువతిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో ఈ హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో గ్రామం ఉలిక్కిపడింది. పోలీసులు ఘటనా సథలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

CHANGE OF NAME


I, ZAINAB ASRA W/O MOHAMMED ABDUL RAZZAK (Old Name) hereby changing my name and henceforth in future I would be known as ZAINEB ASRA W/O MOHAMMED ABDUL RAZZAK (New name) P/No. 119/120 F/No. 401 5th Floor Habeeb Dawood Friends Colony, Manikonda Puppalaguda Rangareddy 500089 Telangana.

DECLARANT.
ZAINEB ASRA
W/O MOHAMMED ABDUL RAZZAK
Place: Hyderabad
Date: 18-10-2025

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

– జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి




**కొమురం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారులు, ఐకెపిఏపిఎంలు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, పంచాయితీల పరిధిలో ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్యం వారసంత వేలం డబ్బుల వసూలు, వ్యక్తిగత మరుగుదొడ్, పంచాయతీ కార్యదర్శుల హాజరు అంశాలపై సమీక్ష నిర్వహించారు. సందర్భంగా కొమురం భీం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జిల్లాలో లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లలో పనులు మొదలు పెట్టని 2 వేల 745 ఇండ్లకు సంబంధించి నెల 23వ తేదీ వరకు పనులు ప్రారంభించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.పి.జి లకు మంజూరైన ఇళ్లను త్వరగా పనులు ప్రారంభించాలని తెలిపారు. మండల సమాఖ్య నుండి లబ్ధిదారులకు కొంత రుణం అందించాలని గ్రామపంచాయతీలో 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తిపన్నులు వసూలు చేయాలని, గ్రామ పంచయతీల పరిధిలో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. వర్షాకాలం ముగిసినందున గ్రామాలలో రహదారులపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, జిల్లాలోని వారసంతలను వేలంలో దక్కించుకున్న వారి నుండి వాయిదా సొమ్మును వసూలు చేసి గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించి జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల హాజరుపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు కార్యక్రమంలో హౌసింగ్ పి.డి.వేణుగోపాల్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### ప్రప్రదమంగా తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లపై

# రాష్ట్ర బంద్ నిర్వహించడం బీసీ ఉద్యమకారుల ఘనత

– సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అసోసియేషన్ నాయకులు
– అన్ని గనులు, డిపార్టుమెంటుల వద్ద వినతిపత్రాలు

**మంచిర్యాల, 18, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** ప్రప్రదమంగా తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లపై రాష్ట్ర బంద్ నిర్వహించడం బీసీ ఉద్యమకారుల బీసీ సమాజం యొక్క ఘనత అని శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు అన్నారు. సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర కమిటి పిలుపు మేరకు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంటులలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, పాలక ప్రభుత్వాలు రిజర్వేషన్లు ప్రకటించకపోవడంతో చట్టసభలలో బీసీలు లేకపోవడం వల్ల బీసీలకు కావలసిన ఉద్యోగాలు,సంక్షేమం అన్నియు కూడా బీసీ సమాజానికి దక్కడం లేదన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ బిల్లును చేర్చి వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుకు సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, ఈ నేపథ్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ మైన్స్ మరియు డిపార్ట్మెంట్లలో మెమొరాండం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయన్నారు.

ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ముఖ్య అతిథులు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ముస్కె సమ్మయ్య, పెట్టం లక్ష్మణులు మాట్లాడుతూ, ఎలాంటి కమిటీలు లేకుండా మాకు కావాలని అగ్రవర్ణాలు రిజర్వేషన్ అడగకున్నను వారికి ఎకనామికల్ వీకర్ సెక్షన్ పేరుతో (ఈడబ్ల్యుఎస్) రిజర్వేషన్ 10 శాతం ఒక వారం లోపలే కల్పించి ముందుకు పోయిన కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ కు కుంటి సాకులు చెప్పడం శోచనీయమన్నారు. బీసీలు తలుచుకుంటే పాలక ప్రభుత్వాలు ఏవియు కూడా మిగలకుండా కాలగర్భంలో కలిసిపోతాయని, బీసీలు ఆగ్రహించక ముందే బిల్లును చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా స్థాయిలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శులు బరపాటి మారుతి, బద్రి బుచ్చయ్య, రాచర్ల చంద్రమోహన్, రఘురాం, కొత్తపెల్లి రవీందర్, రాందాస్, వెంగళ, కుమారస్వామి, గొర్ల సంతోష్, గొల్ల మహేందర్, కొట్టే శ్రీకాంత్, మల్లేష్, పుప్పాల సంపత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ గనులు, డిపార్మెంట్ల ఫిట్ సెక్రటరీలు అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ లు వినోద్, రమేష్, సురేష్, శ్రీనివాస్, కుమారస్వామి, తాళ్లపల్లి పవన్, లక్ష్మణ్, సిద్ధం అజయ్, తిరుపతి, హనుమంతు, సారంగపాణి, పెట్టం శ్రీనివాస్, దిడ్డి రమేష్, మదన్ శ్రీనివాస్, మనోజ్, భీమన్న, వికాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సోదర,సోదరీమణులు, నాయకులు, ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై బీసీ రిజర్వేషన్ల సాధనకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

# బిసి రిజర్వేషన్లపై ఖానాపూర్‌లో సంపూర్ణ బంద్



### కాంగ్రెస్, వామపక్షాల, బిఆర్ఎస్ పార్టీల ర్యాలీలు

**ఖానాపూర్ అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన బందు పిలుపులో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గం లో శనివారం బందు సంపూర్ణంగా జరిగింది. బంద్ సందర్భంగా బస్సులు రాక పోకలు నిలిచి పోయి బస్టాండ్ ప్రాంతాలు బోసి పోయాయి. నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాల్లో బందు విజయవంతం అయింది. బందును విజయవంతం చేసి బీసీలకు సహకరించాలని బీసీ జేఏసీ వ్యాపారులను కోరగా వర్తక వాణిజ్య వ్యాపార సంస్థలు సంపూర్ణంగా బందు పాటించాయి. బంధు సందర్భంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆయా మండల కేంద్రాల్లో కొద్దిసేపు ఆందోళనలు నిర్వహించి బంధు పాటించారు. బందులో బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు పాల్గొన్నప్పటికిని వేరువేరుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వామపక్ష పార్టీలు సైతం బందులో పాల్గొని మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా వేరువేరుగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను కల్పించేందుకు బీసీ బిల్లును ఆమోదించిన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. ఖానాపూర్ పట్టణంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలో నాయకులు వేరువేరుగా నడిరోడ్డుపై గంటల తరబడి ఆందోళనలు చేపట్టి బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిర్మల్

ఎఎస్‌పి రాజేష్ మీనా ఖానాపూర్ లో జరిగిన బందును పరిశీలించి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరువేరుగా చేస్తున్న ఆందోళన నిరసన కార్యక్రమాలకు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. బందు సందర్భంగా నియోజకవర్గంలోని ఉట్నూర్ ప్రాంతంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సైతం మోటార్ సైకిల్లా ర్యాలీ చేసి బందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరక్క శాంతియుతంగా బందు కావడంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# బీసీ జేఏసీ పిలుపుమేరకు లక్ష్మణ చాందలో బంద్ సంపూర్ణం పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్ తో రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా లక్ష్మణ చాంద మండలంలో శనివారం రోజున కాంగ్రెస్ ఆధ్వర్యంలో బందును నిర్వహించారు. నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ మాట్లాడుతు కాంగ్రెస్ పక్షాన బందుకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగం, రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపడం జరిగిందని గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలుకు మద్దతు ఇస్తున్నామని బిజెపి, బారాస పార్టీలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని ఎక్కడ కూడా ఈ నాయకులు బందులో పాల్గొనలేదని దీనిని బట్టి చూస్తే బీసీ కులాల మీద బి ఆర్ ఎస్ కు బిజెపికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్ విషయంలో కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హైకోర్టు స్టే రావడం బాధాకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని తీసుకొచ్చిన జీవోను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి బిల్లును ఆమోదించాలని అన్నారు. ప్రజలను మేల్కొల్పే విధంగా బీసీ జేఏసీ



ఇచ్చిన బందుకు సహకరించిన బీసీ కుల సంఘాలు, విద్యా సంస్థలు, పెట్రోల్ బంకు యాజమాన్యం, ఇతర వ్యాపారస్తులు బందుకు సహకరించి విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు సిరాజుద్దీన్, బిక్కునూరు రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, బిట్లింగు రజనీకాంత్, సిరిపురం నాగేష్, బిరుకుల నర్సయ్య, అజ్గర్, ముద్ర బోయిన వినేష్ , సుంకరి గంగయ్య, బొజ్జ రమణ, కల్లెడ భూమన్న బీసీ సంఘాల నాయకులు జేఏసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మురిమడుగులో బోదకాలు సర్వే








**జన్నారం, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని మురి మడుగు గ్రామంలో శనివారం రోజు ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు బోదకాలు వ్యాధి టాస్ 1 సర్వే నిర్వహించారు. 2030 నాటికి బోధకాలు వ్యాధి లేకుండా ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు. బోద కాలు వ్యాధి అనేది దోమల వలన వ్యాప్తి చెందుతుందని కావున దోమల కాటు నుంచి రక్షించుకోవడానికి దోమతెరలు వాడాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసరాలను, మురుగునీటి కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాదేవి (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కలమడుగు హెల్త్ అసిస్టెంట్లు) కొల్లూరి కమలాకర్, పోచయ్య ల్యాబ్ టెక్నీషియన్ సత్యం, ఏఎన్ఎంలు విశ్వాస,సులోచన, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, భూమక్క, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బంద్ బీసీ ప్రజల ఆకాంక్షలను చాటి చెప్పింది

– బిసి జాక్ నాయకులు, పార్టీల నాయకులు
– బందులోలో పాల్గొన్న ప్రజలకు, బీసీ జేఏసీ బీసీ జేజేలు

**మంచిర్యాల, 18, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** బంధులో పాల్గొని ప్రజల ఆకాంక్ష అయిన బీసీ రిజర్వేషన్లను ఎలిగేత్తి చాటారని బిసి జాక్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు అన్నారు. బీసీ ప్రజల దశాబ్దాల పోరాట ఫలితంగా స్థానిక సంస్థలు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటున్న అగ్రవర్ణ ఆధిపత్యాలను వ్యతిరేకంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంధు మంచిర్యాలలో కూడా సంపూర్ణంగా విజయవంతమైం దన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం, ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి జాక్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడారు నేటి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంధులో భాగంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా కూడా ప్రజలందరూ, వ్యాపార వాణిజ్య విద్యా సంస్థలు, ముఖ్యంగా రోడ్డు రవాణా సంస్థ అయినా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమై ప్రజా రవాణా నిలిచిపోయి జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా బంధు లో పాల్గొని ప్రజల ఆకాంక్ష అయిన బీసీ రిజర్వేషన్లను ఎలిగేత్తి చాటారని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, నరెడ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ బందులో పాల్గొన్న ప్రజలకి, వ్యాపార వాణిజ్య సంస్థలకు విద్యాసంస్థలకు, అన్ని వర్గాల ప్రజలకు బీసీ జేఏసీ ఉద్యమాభి వంద నాలు తెలియజేస్తుందని, ఇప్పటికైనా ఈ వ్యవస్థను తమ చెప్పు చేతుల్లో ఉంచుకున్న అగ్రవర్ణాలు బీసీ ప్రజల ఆకాంక్షను తెలుసుకొని బీసీల




హక్కుల కోసం అడ్డం రావద్దని బీసీ చేసి డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజల ప్రజాస్వామ్యమును, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాయొద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. ఈ రైలీ, నిరసన కార్యక్రమాల్లో బీసీ నాయకులు నీలి శ్రీనివాస్, డా.నిలకంటేశ్వర్, ముకేశ్ గౌడ్, కొండిళ్ల శ్రీనివాస్, కొండయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు వి.లక్ష్మణ్, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు అమెరి శెట్టి రాజు గోప జిల్లా అధ్యక్షుడు రాజేశం గౌడ్, స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు ముత్తోజు రమేష్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు అంకం నరేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్, ఎంబిసి నాయకులు వైద్య భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి, వివిధ బీసీ సంఘాల జిల్లానాయకులు కర్ణకంటి రవీందర్, రాళ్లబండి రాజన్న, విద్యార్థి సంఘ నాయకులు చేరాల వంశీ, ఎండి సల్మాన్, పురెళ్ల నితీష్,, జుమ్మిడి గోపాల్, జాగిరి రాజేష్,బచ్చలి ప్రవీణ్, నామిని రాజేష్,హరీష్ గౌడ్, ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాల్క సుమన్ జన్మదిన వేడుకలు



**లక్షెట్టిపేట, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డ్ లో జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ విప్ డాక్టర్ బాల్క సుమన్ జన్మదిన వేడుకలను పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి సుమన్, మాజీ కౌన్సిలర్ ఓరగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఓరగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ బాల్క సుమన్ విద్యార్థి నాయకుడుగా తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించారన్నారు. అనంతరం ఎమ్మెల్యే గా చెన్నూర్ నియోజకవర్గం లో ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేసి ప్రజలకు అండగా నిలిచారని,బాల్క సుమన్ ప్రజల నాయకుడని కొనియాడారు. అనంతరం మాజీ మండల ప్రధాన కార్యదర్శి మారిశెట్టి సుమన్ మాట్లాడుతూ నేటి యువత బాల్క సుమన్ ను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. యువత ప్రశ్నించకుండా ఉంటే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందవని, యువత సేవ కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ అధ్యక్షులు కాసు ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి ఒరగంటి శ్రీధర్,వార్డ్ ఉపాధ్యక్షులు దర్శనల జనార్దన్, పట్టణ నాయకులు బెత్తపు ప్రణీత్, అవునూరి అక్షయ్,అవునూరి పవన్, అద్లూరి సిద్దార్థ, అద్లూరి సుకుమార్, శ్యామ్ కుమార్,ఒరగంటి శ్రీకర్, అవునూరి కిరణ్, అవునూరి సాయికుమార్, ప్రవీణ్, స్నుహిత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ కై ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ముందు బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి మహా ధర్నా




**మావాలా అక్టోబర్ 18 (ప్రజ్యాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా టీజిస్ ఆర్టీసీ డిపో ముందర బి ఆర్ స్ పార్టీ మాజీ మంత్రి వర్యులు జోగు రామన్న పార్టీ కార్యకర్తలతో మహా ధర్నా నిర్వహించారు ఆదిలాబాద్ జిల్లా వెనుక బడిన జిల్లా అని ప్రస్తుతం ఉన్నా పరిస్థితులో ఉద్యోగా అవకాశాలు చాలా కష్ట తరంగా మారుతున్నాయని, మా రిజర్వేషన్ మాకు ఇవ్వాలని, రాజ్యాంగ సవరణ జరగాలని, "టీ " తాగే అంత సమయంలో 42% బిసి రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టోచాని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు, బిసి రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం ఆగదు అన్నారు.

## బంద్ ప్రశాంతం



**జన్నారం, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ బుధవారం రోజున ప్రశాంతంగా ముగిసింది.వర్తక,వ్యాపార,వాణిజ్య సముదాయాలు,ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు ఈనెల 9న స్టే విధించడం, అదేవిధంగా 17న సుప్రీంకోర్టులో కూడా రాష్ట్ర ప్రభుత్వం వేసిన స్పెషల్ పిటిషన్ ను కూడా కొట్టివేయడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తంచేశారు. కావున మన బీసీలమంతా కలిసి 42% రిజర్వేషన్లు సాధించేంతవరకు కలసికట్టుగా గ్రామ గ్రామాల నుండి బీసీలు చేసే ఉద్యమం హైకోర్టు వరకు తెలియజేసేలా మనం ముందుకు సాగాలని అన్నారు. బీసీలకు మద్దతు తెలిపిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సీపీఐ, సిపిఎం, పార్టీలకు మరియు వర్తక వ్యాపార వాణిజ్య సంస్థల యజమానులకు,ఇతర కుల సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంపూర్ణ బీసీ బంద్

– బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోరుతూ బంద్

**కొమురం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో బీసీల హక్కుల కోసం 42 శాతం రిజర్వేషన్ అమలు కోరుతూ బీసీ బంద్ లో ఖిరిడీ గ్రామ ప్రజలు అన్ని రాజకీయ పార్టీల మద్దతు వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సండే వాసు గ్రామ ఉప సర్పంచ్ కొట్రంగే సాగర్ బైరగాని సతీష్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్య సాయిబాబా వారి 100వ జయంతి వేడుకలు....




**చింతల మానేపల్లి, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి) :** కొమురం భీమ్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పారిగాం గ్రామం లో శ్రీ సత్య సాయిబాబా భజన మండలి వారి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయిబాబా వారి 100వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 100వ జయంతి కార్యక్రమన్ని పురస్కరించుకుని పలు గ్రామాల నుంచి భక్తులు వచ్చి అధిక సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరులే మురళీధర్, ఝాడే గిరిధర్, హులకే బాబురావు, నరులే ప్రకాష్,ధ%ళి%ద్రే భవుజీ, బోర్కుటే మిట్టు, చన్క పూరే రావుజి, ఎలములే పాండుర%ళి%గ్, చన్కపురే గజానన్, నాగపూరే సంతోష్, మహిళలు వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీసీ బంద్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్





**మంచిర్యాల, 18, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె సత్యం ఆధ్వర్యంలో బీసీ సంఘాల బంద్ కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ర్యాలి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంకం నరేష్,పల్లె భూమేష్,అత్తి సరోజ,బేర సత్యనారాయణ, సుంకరి రమేష్,ఎర్రం తిరుపతి, తాజుద్దీన్,శ్రీరాముల మల్లేష్, శ్రీపతి శ్రీనివాస్, ఎడ్ల శంకర్, సుధీర్, కర్రు శంకర్, వోడ్నాల రవీందర్, పడాల శ్రీనివాస్, బల్లికొండా రమేష్, గంగులు, పెంట ప్రదీప్, దామోదర్, జెట్టి చరణ్, రాపర్తి కిషోర్,రమణ రావు, మహమ్మద్ రఫీ, అక్రమ్, బాపు, పల్లపు రాజు, గట్టయ్య, మొగిలి తిరుపతి, టిబిజికేఎస్ నాయకులు గొర్ల సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు చివరి తేదీ అక్టోబర్ 23



**గద్వాల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్(2025%-%26)లో చదవడానికి ఆసక్తి గలవారు అక్టోబర్ 23 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఓపెన్ స్కూల్ మరియు ఇంటర్ విధానం ద్వారా విద్యను కొనసాగించడం వల్ల చదువును మధ్యలో ఆపివేసిన వారికి,ఉద్యోగులు,గృహిణులు,లేదా ఇతర బాధ్యతల కారణంగా సాధారణ పాఠశాలలకు హాజరు కాలేకపోయిన వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని అన్నారు.టాస్ తెలంగాణ ఓపెన్ సొసైటీ(టాస్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ (2025-26) విద్యా సంవత్సరానికి జిల్లాలో 1780 మందికి అవకాశం కల్పించగా,ఇప్పటివరకు కేవలం 1065 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.మిగిలిన విద్యార్థులు 2025 అక్టోబర్ 23వ, తేదీ లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు.జిల్లాలోని 17 సెంటర్లలో (పాఠశాలలు,కళాశాలల్లో) దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించబడిందని, విద్యార్థులు సమయానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని,విద్యార్థులు ప్రభుత్వ ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్‌ను సందర్శించి తమ వివరాలను నమోదు చేయాలని సూచించారు. టాస్ ద్వారా ఇచ్చే సర్టిఫికెట్లు ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగాల కోసం అలాగే ఉన్నత విద్యకు కూడా సమానంగా ఉపయోగపడతాయని ఆయన వివరించారు.ఈ నేపథ్యంలో,అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రిజర్వేషన్ ఇచ్చే వాళ్ళు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయడం విడ్డురం

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- బంద్ సందర్భంగా మహబూబ్ నగర్ డిపో ముందు నిరసన



**మహబూబ్ నగర్ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రిజర్వేషన్ ఇచ్చే వాళ్ళు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయడం విడ్డురంగా వుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 42 శాతం అమలులో భాగంగా రాష్ట్రంలో తలపెట్టిన బంధును పురస్కరించుకొని ఆయన శని వారం మహబూబ్ నగర్ బస్ డిపో ముందు నిరసన తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు చేయాలని రాహుల్ గాంధీ వద్దకు వెల్లి తెలంగాణా ప్రజలు అడుగుతున్నారన్నారు. ఉద్యమాలు ఎక్కువ అయ్యాయనే విషయం చెప్పి పార్లమెంట్లో కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తెచ్చే విధంగా చూడాలన్నారు. పార్లమెంట్ లో బిల్లు పెట్టి బీసీ రిజర్వేషన్ ఇవ్వగలిగే బీజేపీ కూడా ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మేధావులు ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజల దృష్టి మరల్చేందుకు రెండు పార్టీలు ప్రయత్నమూ చేస్తున్నాయన్నారు. రెండు పార్టీలకు చిత్తశుద్ధి ఉంటె ఢిల్లీలో ధర్నాలు చేసి రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లుకు ఆమోదం పొందేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పట్టణ అధ్యక్షులు శివరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి,రాము, నవకాంత్, నరేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్‌కు మద్దతు తెలిపిన బాసు హనుమంతు నాయుడు

- రాష్ట్రంలో బీసి జనాభా ఎంతోఉందొ అంత రిజర్వేషన్ వాట ఇవ్వాల్సిందే





**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 18:** తెలంగాణ రాష్ట్ర బంద్ కు ర్యాలీగా వెళ్లి మద్దతు తెలిపిన గద్వాల నియోజక వర్గం గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో ఆ జనాభా ప్రకారంబిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ప్రధాన కూడిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి అనంతరం బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో బీసీల యొక్క జనాభా ఎంత ఉందో అంత బీసీ రిజర్వేషన్ తగ్గట్టుగా కచ్చితంగా ఇవ్వాల్సిందే అని మాట్లాడం జరిగింది.

## 42 శాతం రిజర్వేషన్‌లు బీసీ ప్రజల హక్కు

- కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్ ద్రోహులు - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 18:** బిఎస్పీ పార్టీ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు మాట్లాడుతూ.. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు దివంగత కాన్సీరామ్ విపి సింగ్ ప్రభుత్వంపై పోరాటం చేసి 27 శాతం సాధించిన రిజర్వేషన్లు నేటికి దేశంలో కొనసాగుతున్నాయని అన్నారు.ఆ రిజర్వేషన్ లు కూడా విద్య, ఉద్యోగాలకు పరిమితం అయ్యాయని అన్నారు. బీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు నేటికి లేకపోవడం దుర్మార్గమని అన్నారు.రిజర్వేషన్ లకై వేసిన కాకా కమిషన్ నివేదికను పార్లమెంట్ సాక్షిగా చించేసిన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శలు చేశారు.అదేవిధంగా మండల్ కమిషన్ కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చెపట్టిన బీజేపీ బీసీ ఉద్యమంను అణచివేసిందన్నారు. నేడు కాంగ్రెస్,బీజేపీలు బీసీ లకు రిజర్వేషన్ లు కావాలని రోడ్లపై ధర్నాలు చేయడం సిగ్గు చెటని అన్నారు.వీపి సింగ్ ప్రభుత్వం పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ ల కొరకు తీర్మానం పెడితే కాంగ్రెస్, బీజేపీలు తమ మద్దతును ఉపసంహారణ చేసుకొని ప్రభుత్వంను కూల్చిన చరిత్రను దేశ ప్రజలు మరచి పోలేదన్నారు.అడుగడుగునా బీసీ ఉద్యమంను నీరుగార్చిన చరిత్ర ఆ రెండు పార్టీలకు ఉందన్నారు.ఇప్పుడైన బీసీ సమాజం మేల్కొని ఓటు చైతన్యం కావాలని తెలిపారు.ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత ఇవ్వాల్సిందే.42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వాలని గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణకు శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ అసెంబ్లీ అధ్యక్షుడు బందారి రాజు, ఉపాధ్యక్షుడు ఆకేపోగు వెంకట్,అసెంబ్లీ కార్యదర్శి సోంపురం దేవన్న, కోశాధికారి ముత్యాలా ఆంజనేయులు,గద్వాల్ టౌన్ అధ్యక్షుడు దేవేందర్,రామకృష్ణ, వెంకటేష్ నాయక్, ఉల్లిగడ్డల గోవింద్,సురేష్ ఇతరులు పాల్గొన్నారు.




# ప్రజల సహకారంతో బంద్ ప్రశాంతంగా ముగిసింది: జిల్లా ఎస్పీ డి జానకి





**మహబూబ్ నగర్ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బి.సి. రిజర్వేషన్ల కోసం నిర్వహించిన బంద్ మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రశాంత వాతావరణం ముగిసిందని ఎస్పీ దరావత్ జానకి పేర్కొన్నారు. బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపుతో శని వారం మహబూబ్‌నగర్ జిల్లాలో బంద్ నిర్వహించబడింది. బంద్ సందర్భంగా ప్రజలు ప్రశాంతంగా సహకరించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు అని, ప్రజా ఆస్తులకు లేదా ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు అని అన్నారు.

**ఎస్పీ డి జానకి పర్యవేక్షణలో సమర్థ భద్రతా ఏర్పాట్లు**

జిల్లా ఎస్పీ స్వయంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారులు, బస్ స్టాండ్ చౌరస్తా, వ్యాపార కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు విద్యాసంస్థలను సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్పీ పోలీసు అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో జాగ్రత్తగా ఉండాలని, ప్రజలతో సయోధ్యతో వ్యవహరించాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అదనపు బందోబస్తు, రోడ్ పట్రోలింగ్, సెన్సిటివ్ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టబడ్డాయి. సీసీ కెమెరాల ద్వారా పరిస్థితులను నిరంతరం మానిటర్ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రత్నం, డిఎస్పీ వెంకటేశ్వర్లు, డి సీ అర్ బీ డిఎస్పీ రమణా రెడ్డి, డిటిసి డిఎస్పీ గిరిబాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, తదితర పోలీసు అధికారులు పాల్గొని బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు.

# బీసీ రిజర్వేషన్ పై ఇరు పార్టీల పోటాపోటీ నిరసన కార్యక్రమం





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్18:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పాత బస్టాండ్ లో వివిధ పార్టీలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలోని బిసి రిజర్వేషన్ అమలుపరచాలని రాష్ట్ర బీసీ సంఘం జేఏసీ నేతలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం రోజు 42% బీసీ రిజర్వేషన్ ఇవ్వాలనే నినాదంతో కాంగ్రెస్,బీజేపీ,బిఆర్ఎస్, సిపిఐ, సిపిఐఎంఎల్ (ప్రజాపంథా),సిపిఐఎంఎల్ (మాస్ లైన్) వంటి వివిధ పార్టీలు, బీసీ సంఘం జేఏసీ నాయకులు హెూరాహెూరీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఒక పార్టీ నాయకులు మరో పార్టీపై వ్యతిరేకంగా నినాదాలు చేసుకోవడంతో రసవత్తరంగా నిరసన కార్యక్రమం కొనసాగింది.పోలీసులు ఇరుపార్టీల నాయకులను సమయస్ఫూర్తితో శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టాలని సూచించారు. వివిధ పార్టీ నాయకులు శాంతియుతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించి ముగించారు.వ్యాపారస్తులు కూడా స్వచ్ఛందంగా తెలంగాణ రాష్ట్ర బంద్ కు సహకరించారు.ఈ కార్యక్రమంలో ఇరువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**తెలంగాణ బంద్ ఇది ఎవరిపై పోరాటం...?**

బిరాష్ట్ర బంద్ ఎవరిపై పోరాటం చేస్తున్నట్లు...? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది 42% శాతం రిజర్వేషన్ల కోసం బిసి సంఘాలు బంద్ చేపట్టాయి.దానికి కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ బీజేపీ, సీపీఐ-సీపీఎం సహా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి.అన్ని పార్టీలు సపోర్ట్ చేస్తే మరి బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతోంది.కేంద్ర ప్రభుత్వానికా..? రాష్ట్ర ప్రభుత్వానికా..? అసలు ఈ పోరాటం ఎవరిపై ఈ బంద్ ఎలా ఉందంటే అందరూ కోమటోల్లే మరి కోడి ఎక్కడ పాయె అన్నట్లుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అందరూ బీసీ రిజర్వేషన్ కోసం పోరాడితే మరి ఇచ్చే వారెవరు..?

# బీసీ రిజర్వేషన్ పై పేటలో ఇరు పార్టీల నాయకుల నిరసన



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో అఖిలపక్షము మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బందుకు తెలుగుదేశం పార్టీ తరపున ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాముల యాదవ్ బందులో పాల్గొని టిడిపి తరపున మద్దతు తెలిపారు ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో నర్సిరెడ్డి చౌరస్తాలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కూర్చున్న తర్వాత బీసీలకు 33% రిజర్వేషన్ కల్పించి చట్టసభలకు పంపిన ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ బీసీలను ఎమ్మెల్యేలను ఎంపీలను మంత్రులను జిల్లా పరిషత్ చైర్మన్ ఎంపీపీ లను అవకాశం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు అదేవిధంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య గారిని ఎల్బీనగర్ నుంచి శాసనసభ్యునిగా టికెట్ ఇచ్చి బీసీ బీసీ ముఖ్యమంత్రిగా తెలంగాణకు ఆరు కృష్ణయ్య పేరును డిక్లేర్ చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు బీసీలకు 42 శాతం వెంటనే ప్రభుత్వము బిల్లు పెట్టి ఆమోదించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ టిడిపి పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్ కార్యదర్శి మదర్ హుస్సేన్ మరియు కాంగ్రెస్ టీఆర్ఎస్ సిపిఎం సిపిఐ బీసీ సంఘాలు ప్రజా సంఘాలు పాల్గొన్నారు

## ధన్వాడలో తెలంగాణ రాష్ట్ర బందు కార్యక్రమం విజయవంతం





**ధన్వాడ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి )** నారాయణ పేట్ జిల్లా ధన్వాడ మండలం లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే 42 శాతం బి సి రిజర్వేషన్ ను అమలు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర బందు ను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు బి సి సంఘాల నాయకులు పాల్గొన్నారు బి సి లకు కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అత్యధికంగా బీసీ జనాభానే ఉందన్నారు కావున బీసీలకు న్యాయం చేయాలన్నారు కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు నరహరి బీజేపీ సీనియర్ నాయకులు రాంచంద్రయ సుంకు ఉమేష్ కుమార్ బీజేపీ మండల అధ్యక్షుడు శివరాజ్ మకాం సురేందర్ గోవర్ధన్ గౌడ్ సి పి ఐ కార్యవర్గ సభ్యులు సి వెంకటేష్ మరాఠీ రవి నడిమింటి నరసింహులు ఆంజనేయులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ బంధుకు కాంగ్రెస్ మద్దతు

- బంధులో పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
- బీసీ రిజర్వేషన్ పై ఎందుకింత కక్షపూరితం కేంద్ర ప్రభుత్వం చేస్తుంది
- బీసీలు ఎదగకూడదా



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 18:** తెలంగాణ రాష్ట్రం అంతట బిసి రిజర్వేషన్ కొరకు జేఏసీ చేపట్టిన బందుకు కాంగ్రెస్ పార్టీ తరపున అలంపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్ కొరకు బిసి సంఘాల జేఏసీ చేపట్టిన తెలంగాణ బంద్ కి మద్దతు తెలిపారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ..బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుంది ఎందుకింత బీసీలపై కక్ష మొండి వైఖరి బి సి రిజర్వేషన్ ఇవ్వండి అని అడుక్కోవడం కాదు అది భారత రాజ్యాంగంలో రాసినటువంటి నిబద్ధతను కచ్చితంగా ఇవ్వాల్సిందే ఆ అని సంపత్ కుమార్ మాట్లాడడం జరిగింది. గద్వాల జిల్లా ఓబీసీ చైర్మెన్ నల్లారెడ్డి అధ్యక్షతన ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముక్య నాయకులు అంతా కలిసి ఎర్రవల్లిలో బంధు నీ విజయవతం చేశారు. వ్యాపారస్థులు,అంతా సహకరించి బీసీలకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై అసలు దోషి బీజేపీయే అని ఆల్ పార్టీలు ప్రజా సంఘాలు



**కొల్లాపూర్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి.** మునిసిపల్ పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా దగ్గర.అఖిల పక్షం, సామాజిక ప్రజా సంఘాలు నిర్వహించిన బంద్ లో ప్రజా సంఘాలు ఆల్ పార్టీలు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కులగణను చేపట్టి బీసీలు 56% గా ఉన్నారని తేల్చిందని అన్నారు. 56% గా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించడం సముచితమైనదని భావించి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని అన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నదని పార్టీలు ప్రజా సంఘాలు విమర్శించారు.రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి న్యాయస్థానాలపై వెూపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు.నేడు తలపెట్టిన బందులో పాల్గొనే నైతిక అర్హత బీజేపీకి లేదన్నారు.బీసీ రిజర్వేషన్లను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న బిజెపి, ఏ ఉద్దేశంతో బంద్ లో పాల్గొంటుందో తెలంగాణ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు వేసిన ఓట్లతో గద్దెనెక్కిన ఎనిమిది మంది ఎంపీలు,ఎమ్మెల్యేలు,ముగ్గురు ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ లపై నేడు తలపెట్టిన బంద్ పూర్తిగా బిజెపి కపట వైఖరికి,ధమన నీతికి,ద్వంద విధానాలకు వ్యతిరేకంగానే అనే విషయాన్ని తెలంగాణ సమాజం గుర్తించుకోవాలని అన్నారు.కాబట్టి తక్షణమే బీజేపీ రాజ్యాంగ సవరణ చేసి,9వ షెడ్యూల్ లో చేర్చాలని, 42% నికి చట్ట బద్దత కల్పించాలని ప్రజా సంఘాలు పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి జ్ఞాపకార్థం భద్రకాళీ గోశాలకు ఆవు, దూడ దానం



**హన్మకొండ, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరంలోని చారిత్రాత్మక శ్రీ భద్రకాళీ దేవస్థానం గోశాలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి శ్రీమతి దొంతి కాంతమ్మ, తండ్రి శ్రీ నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం ఆవు, దూడను దానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు తానుపునూరి వీరస, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వరరావు సమక్షంలో దేవాలయ పర్యవేక్షకుడు కాంతికుమార్‌కు శనివారం గోశాలలో ఆవు, దూడను అందజేశారు. ఈ విషయాన్ని భద్రకాళీ దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలియజేశారు.

## హసన్‌పర్తి మండల నూతన ఎంపిడివోను కలిసిన కారోబార్ సంఘ నాయకులు



**హసన్‌పర్తి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల నూతన ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి సుమన వాణిని తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్ ఉద్యోగుల సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలమొక్క అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం, జిల్లా గౌరవ అధ్యక్షులు గుండ్లపెల్లి వెంకన్నగౌడ్, మండల అధ్యక్షులు మేడ యాదగిరి, బండి రమేష్, మండల కార్యదర్శి కుక్కముడి నరేష్, సిఇఓ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్టను శుభ్రపరిచిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



**హసన్‌పర్తి, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద చెరువు కట్ట శుభ్రత కార్యక్రమం శనివారం ఉదయం చేపట్టారు. అధ్యక్షులు ఆకుతోట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి వెంకటస్వామి నాయకత్వంలో కట్ట మొదటి నుండి చివరి వరకు ఇరువైపులా పెరిగిన తుమ్మ, పిచ్చి చెట్లను వాకర్స్ సొంత ఖర్చులతో తొలగించారు. అదే విధంగా కట్ట పైభాగాన్ని ఎత్తుపల్లాలు లేకుండా చదును చేయించి, సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సేవా కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి కోడెల మురళి, ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, సహాయ కార్యదర్శి సతీష్ కుమార్, రిపోర్టర్ సంజీవ్ కుమార్, సాయిని రామరాజు, వేల్పుల సంపత్, సదానందం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుల చే ప్రశంసలు అందుకున్న 'బూర బాలకృష్ణ'



**ఆత్మకూరు, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** వృద్ధురాలు పోగొట్టుకున్న డబ్బులను పోలీసులకు అందజేసి తిరిగి వృద్ధురాలికి చేరేలా చేసి మానవత్వాన్ని చూపిన బూర బాలకృష్ణను బాల్య మిత్రులు ప్రశంసల జల్లులు కురిపించారు. ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బూర బాలకృష్ణ రెండు రోజుల క్రితం బస్టాండ్ వద్ద కటాక్షపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు ముత్యాల రాజమ్మ డబ్బులు పోగొట్టుకోగా బాలకృష్ణకు దొరికాయి. అయితే బాలకృష్ణ మానవత్వాన్ని చాటుకుని దొరికిన డబ్బును స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ సంతోష్ కి అందజేశారు. వారు డబ్బులు పోగొట్టుకున్న రాజమ్మా ను వెతికి డబ్బులు అందజేశారు. దీంతో పోలీసులచే బాలకృష్ణ శభాష్ అనిపించుకున్నాడు. బాలకృష్ణ చిన్ననాటి మిత్రులంతా కలిసి బాలకృష్ణను సన్మానించి ప్రశంసలతో ముంచారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల రాజు, వంగాల భగవాన్ రెడ్డి, తోట దేవేందర్, బరుపట్ల కిరీటి, సముద్రాల సురేష్, బూర రామకృష్ణ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**– నల్లబెల్లిలో బీఆర్ఎస్ పార్టీ డిమాండ్**



**నల్లబెల్లి/అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్ల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ మాట్లాడుతూ. బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు బీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయని, వీరి వల్లే రిజర్వేషన్ల అమలు ఆగిపోయిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పిలుపు మేరకు నల్లబెల్లి మండలంలో బంద్ నిర్వహించి, షాపులు, విద్యాసంస్థలు, బ్యాంకులు, పెట్రోల్‌బంకులు, కార్యాలయాలు మూసివేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలెపు రాజేశ్వర్‌రావు, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ఇంగ్లీ శివాజీ, మామిళ్ల మోహన్‌రెడ్డి, నానబోయిన రాజారాం యాదవ్‌తో పాటు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం

- బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి
- బీసీ బంద్ విజయవంతం
- ఆత్మకూరులో బంద్ సంపూర్ణం
- బంద్‌లో పాల్గొన్న బిజెపి, అఖిలపక్షం, ప్రజా సంఘాల నాయకులు



**ఆత్మకూరు, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** రేవంత్ సర్కార్ అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బీసీ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమం ఆత్మకూరు మండల వ్యాప్తంగా విజయవంతమయింది. ఉదయం 7 గంటల నుంచే భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం లతోపాటు అఖిలపక్ష నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రానికి చేరుకొని బంద్ లో పాల్గొని దుకాణాలు, వర్తక వాణిజ్య సముదాయాలు, స్కూల్లు, కాలేజీలు, బ్యాంకులు మూసి వేయించారు. అనంతరం పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులతో కలిసి అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు. బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని, 42 శాతం పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని, ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని



వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించేవరకు బిజెపి ఆధ్వర్యంలో పోరాడుతామని వారు స్పష్టం చేశారు. ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాన్ని నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ, మండల ఉపాధ్యక్షుడు అర్షం సుధాకర్ మాదిగ, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్, బీజేపీ జిల్లా నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, సముద్రాల రవి మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, దళిత బహుజన జిల్లా నాయకుడు మోరే ఐలయ్య, కుక్కల కుమారస్వామి, బయ్యమాలగం, కుక్కల సదయ్య, వరికెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ, సామాజిక ప్రాధాన్యత పెంపు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**డాక్టర్ బండి రజనీ కుమార్**



**హసన్‌పర్తి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థలలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుకు హసన్‌పర్తి మండలంలో మంచి స్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాల్లో బంద్ పూర్తిస్థాయిలో అమలైంది. వ్యాపార సంస్థలు, రవాణా సేవలు కొంతసేపు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ : బీసీ వర్గాల హక్కులు సురక్షితంగా ఉండాలంటే 42 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన న్యాయం జరగాలని కోరారు.

ఈ బంద్‌లో బీ ఆర్ఎస్ పార్టీ నాయ కులు చురుకుగా పాల్గొన్నారు. హసన్‌పర్తి బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షులు డాక్టర్ బండి రజనీ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ కుమార్ పెద్దిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దోమ శ్రీనివాస్, పాక్స్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, తిరుపతి, సురేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ బీసీల రాజకీయ, సామాజిక ప్రాధాన్యత పెంపు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, రిజర్వేషన్‌పై ఎటువంటి రాజీ పడకూడదని పేర్కొన్నారు.

## సంగెం మండలంలో "బిసి బంద్"..విజయవంతం



**సంగెం, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం సంగెం మండలంలో బిసి ప్రజాసంఘం కుల సంఘాలు మండలంలో ఉన్న అన్ని పార్టీల నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతం అయింది. ఉదయం నుంచే రహదారుల వెంట తిరుగుతూ బందుకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీంతో వ్యాపారస్తులు ప్రయివేట్ స్కూల్లు పెట్రోల్ బంకులు స్వచ్ఛందంగా బందుకు సహకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ బీజేపీ బీఆరెస్ ఎంసీపీఐయి సిపిఐ సీపీఎం ఏమార్పిఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు బిసి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి

**– రాయపర్తి మండలంలో బీసీ బంద్ ప్రశాంతం – పార్లమెంటులో 42 శాతం బీసీ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి**







**రాయపర్తి అక్టోబర్ 18 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ విజయవంతము అయింది. బీసీ రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని బిసిలకు 42% రిజర్వేషన్ రాజ్యాంగ బద్ధంగా చట్టసభలలో ప్రకటించాలి అని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం బీసీ బంద్ కు మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు మేరకు రాయపర్తి మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమం నిర్వహించి శాంతియుతంగా షాప్ లను, పాఠశాలలు, జూనియర్ కాలేజీ లు బంద్ చేయించి బందును విజయవంతం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు. రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు బందెల బాలరాజు, బండారి శ్రీనివాస్, పూస మధు, అక్బర్, సోమయ్య, ఉబాని సింహాద్రి, గురునాథం, శ్రీనివాస్ రెడ్డి, చిన్నాల ఉప్పలయ్య, చందూ రాము, బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**– రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**రాయపర్తి, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాలకుర్తి నియోజక వర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి, టిపీసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్రెడ్డి ఆదేశాల మేరకు శనివారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిన్చింది. రాయపర్తి మండల కేంద్రంలోనీ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొని బీసీల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు పాటుపడశలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల ముఖ్య నాయకుల, రవీందర్ రెడ్డి,మచ్చ నిలయ, మహేందర్ రెడ్డి, మచ్చ రమేష్, కళ్యాణ్ గౌడ్,బీసీ నాయకులు,యువజన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని, విజయవంతం చేసారు.

## బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది

**– బీసీ బిల్లులు ఆమోదింపజేసి, బీజేపీ నేతలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలి – స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**

**జఫర్ గడ్ అక్టోబర్ 18 ప్రజాజ్యోతి :** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు నేడు జఫర్గడ్ మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఈ సందర్భంగా. మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం. రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు. బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలనే అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది. ఆ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టింది. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసింది.

ఇది బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల నాయకులు



అన్నెబోయినబిక్షపతి, కొత్వాల్ కుమార్, వెంకట్రామనర్సయ్య, సింగారపు శ్రీధర్,రాజు,జువారి రమేష్, సత్యనారాయణ, విజయ్ మోహన్ రావు, ఇల్లందుల బాబు, మొగిలి జ్యోతి యాకయ్య,సింగా రపురమేష్,కన్న సోమశేఖర్ పరశురాములు,జిట్టబోయిన రవి, మంచాల అనిల్,కుల్లా రాజు,ఉల్లి శివరాజు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

## బీసీ బిల్లుపై బీజేపీని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

**– బిజెపి నాయకులు నూకల కృష్ణ యాదవ్**



**చెన్నారావుపేట అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బిజెపి కార్యకర్తల సమావేశంలో నూకల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42% బీసీ రిజర్వేషన్ల హామీ కేవలం ఎన్నికల స్టంట్. ముఖ్యమంత్రి బీసీల ఆశలతో ఆడుకుంటున్నారు అని బీసీ రిజర్వేషన్ల బిల్లు కోర్టులో నిలబడక పోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఈ ప్రభుత్వం కోర్టులో తమ వాదనను బలపరుచుకోలేక, ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించి తప్పుడు జీవో ఇచ్చింది. అందుకే కోర్టు ఆ జీవోను కొట్టేసింది అని ఈ చట్టపరమైన లోపం గురించి కాంగ్రెస్ పెద్దలకు తెలియదా? తెలిసినా కూడా తప్పుడు జీవో ఇచ్చి, బీసీలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకోవడం వెన్నుపోటు కాదా? అని ఆయన అన్నారు . కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ముందు మంత్రివర్గంలో 42 శాతం బీసీ మంత్రులకు ప్రాతినిధ్యం కల్పించాలి. బీసీలారా! కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలను నమ్మవద్దు. బీసీల హక్కుల కోసం పోరాటం చేసే సత్తా, చిత్తశుద్ధి బీజేపీకి మాత్రమే ఉంది అని ఆయన అన్నారు.

## ఒకే డిమాండ్‌పై 'ఆల్ పార్టీ' ధర్నా వెనుక అంతర్యమేమిటి ?

**తెలంగాణలో అవాక్కవుతున్న సామాన్యులు**





**వరంగల్, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్లపై ప్రస్తుతం నెలకొన్న విచిత్ర పరిస్థితిని చూసి సామాన్య ప్రజలు అవాక్కవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో, దానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మద్దతు ప్రకటించడం గందరగోళానికి దారితీసింది.

**ప్రజలు నిలదీస్తున్నారు..?** ఎవరు ఎవరిపై ధర్నా చేస్తున్నారు? "అసలు ఏం జరుగుతోంది? 42 శాతం రిజర్వేషన్లు కావాలని ముఖ్యమంత్రి ఢిల్లీలో ధర్నా చేస్తే, ఆ బిల్లుకు ఆమోదం తెలపకుండా కేంద్రం అడ్డుపడుతోందని చెప్పారు. ఇప్పుడు అదే అంశంపై హైకోర్టు స్టే ఇస్తే, అడ్డుపడుతున్న బీజేపీ నేతలు కూడా మద్దతు ప్రకటించారు. ఒకరికి నష్టం జరిగితే మరోకరు మద్దతు ఇచ్చేది ఏమిటి? ప్రజలను పిచ్చివాళ్లను చేస్తున్నారా?" అని బీసీ వర్గాలు, మేధావులు బహిరంగంగా ప్రశ్నిస్తు న్నారు. మూడు ప్రధాన పార్టీలు ఒకేసారి ధర్నాకు మద్దతు ఇవ్వడంపై బీసీ సంఘాల నేతలలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం పంపిన బిల్లులు న్యాయపరంగా చెల్లవని తాము ముందే చెప్పామని, ఇది కాంగ్రెస్ డ్రామా అని విమర్శిస్తోంది. మరోవైపు, కాంగ్రెస్ నేతలు మాత్రం బీజేపీయే దీనికి ప్రధాన అడ్డంకి అని పదేపదే నిందలు వేస్తున్నారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా కేంద్రమే కుట్ర చేస్తోందని అంటున్నారు. మొత్తంగా, 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అన్ని పార్టీలకూ చిత్తశుద్ధి ఉన్నప్పుడు, దానికి రాజ్యాంగపరమైన రక్షణ కల్పించేందుకు ఎందుకు ఏకం కావడం లేదన్నది ప్రధాన ప్రశ్న. "రిజర్వేషన్ల అమలుపై మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కలిసి కూర్చుని శాశ్వత పరిష్కారం కోసం పోరాడాలి. కేవలం ఎన్నికల ముందు మాత్రమే మాకు న్యాయం గుర్తుకొస్తుందా?" అని బీసీ యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ 'ఆల్ పార్టీ' ధర్నా వెనుక నిజమైన కారణం బీసీలకు న్యాయం చేయడమా? లేక కేవలం రాజకీయ లబ్ధేనా? అనేది ప్రజలు తేల్చుకోవాల్సిన పరిస్థితి.

## బీసీ హక్కులను కాపాడేది బిజెపి మాత్రమే

### నారాయణదాసు నాగరాజు
### బీసీ బంద్ కు బీజేపీ సంపూర్ణ మద్దతు

తుంగతుర్తి, అక్టోబర్ 18,(ప్రజా జ్యోతి): బీసీ సామాజిక న్యాయం కోసం చేపడుతున్న పోరాటానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని బీజేపీ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు నారాయణ దాసు నాగరాజు తెలిపారు. శనివారం బీసీ జేఏసీ



పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ కార్యక్రమానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో, మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ...ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో బీసీ జేఏసీ చేపట్టిన ఈ ఉద్యమం, సామాజిక న్యాయానికి నిదర్శనం అని వారు అన్నారు. దేశంలో బీసీల హక్కుల కోసం బీజేపీ సుదీర్ఘకాలంగా పోరాడుతోందని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీ మంత్రులు ఉండటం దీనికి స్పష్టమైన ఉదాహరణగా పేర్కొన్నారు. 1931 తర్వాత తొలిసారిగా కేంద్రం కులగణన చేపట్టినందుకు, ఇది బీసీల చారిత్రాత్మక విజయం అని అన్నారు.

బీసీ జనాభా ఆధారంగా విధానాలు రూపొందించాలన్నదే బీజేపీ ఆలోచన అని, దీనిపై మోదీ, అమిత్ షా స్పష్టమైన దృక్కోణం బీసీ సమాజానికి మేలు చేస్తుందని చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు కత్తులు నరేష్, పులి పంపుల సైదులు గౌడ్, పెండెం యాదగిరి,ఉప్పల లింగయ్య, వెంకన్న, భరత్, నవీన్, ప్రవీణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లుకు బీజేపీ మోకాలడ్డు

### బీసీ బందులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ

తుంగతుర్తి, అక్టోబర్ 18,(ప్రజా జ్యోతి): బీసీ బిల్లుకు బిజెపి పార్టీ మోకాళ్ళడ్డుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్ మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల



ఇచ్చిన పిలుపుమేరకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సూచనలతో శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలిపి ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే అడ్డుకుంటుందన్నారు.

బిల్లును గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం, అటు కేంద్ర ప్రభుత్వం బిల్లును పాస్ చేయకుండా ఉద్దేశపూర్వకంగానే నిలిపివేసి అందుకు తమ కారణం కాదన్నట్లు నటిస్తుందని దుయ్యబట్టారు. బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తునికి సాయిలు, గోపగాని రమేష్ గౌడ్, తడకమల్ల రవికుమార్, శ్రీనివాస్, నాగమల్లు, బొంకూరు సాయి, నల్లబెల్లి వెంకటేష్, లతీఫ్, వెంకన్న, చంద్రయ్య, పాష తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో బీసీ బంద్ విజయవంతం

### స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసిన వ్యాపారస్తులు
### గ్రామాల్లో సైతం బంద్ వాతావరణం

తుంగతుర్తి, అక్టోబర్ 18,(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జేఏసీ ఆధ్వర్యంలో





రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇవ్వడంతో తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బంద్ సంపూర్ణంగా జరిగింది. శనివారం ఉదయం నుంచి మండల కేంద్రంలో బీసీ సంఘాల నాయకులు బంద్ ను విజయవంతం చేసేందుకు వ్యాపార, వాణిజ్య సంస్థలను మూసి వేయించారు. పలువురు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందు చేసి మద్దతు తెలుపగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి, వీధులు నిర్మానుష్యంగా మారాయి. విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు సూచనలతో ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఒకవైపు అడ్డుకుంటూ.. మరోవైపు బందులో పాల్గొంటారా?

### ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ, న్యూ డెమోక్రసీ పార్టీలు
### బీసీ రిజర్వేషన్లు ఆగడానికి బీజేపీ నే కారణమని ఆరోపణ

తుంగతుర్తి, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): ఒకవైపు బీసీ బిల్లును అడ్డుకుంటూ..



మరోవైపు బీసీ బందు లో బిజెపి పార్టీ పాల్గొనడం సిగ్గుచేటని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ విమర్శించారు. శనివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ తో బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు మద్దతుగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు కలిసికట్టుగా బందులో పాల్గొని ర్యాలీ నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై బీజేపీపై విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల అమలును అడ్డుకున్నదే బీజేపీ అని, ఇప్పుడు అదే పార్టీ బంద్‌లో పాల్గొంటూ డ్రామాలు ఆడుతోందని వారు ఘాటుగా విమర్శించారు.తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో పూర్తి చిత్తశుద్ధితో ఉందని చింతకుంట్ల వెంకన్న స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చట్ట సభల్లో బిల్లును ఆమోదించి, ఆర్డినెన్స్ కూడా జారీ చేసినట్లు తెలిపారు.గవర్నర్ ఒక్క సంతకం పెట్టి ఉంటే ఈ సమస్య ఉండేది కాదు. కానీ, బిల్లును ఆపాలనే కుట్రతోనే దానిని కేంద్రానికి పంపారని బుర్ర శ్రీనివాస్ ఆరోపించారు.ఒకవైపు చట్టపరంగా అడ్డంకులు సృష్టిస్తూ, మరోవైపు ఇప్పుడు బీసీల కోసం చేపట్టిన బంద్‌లో పాల్గొనడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వారు విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, కొండ రాజు,కటకం వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు, జలంధర్, సూదగాని రాజయ్య, అబ్బ గాని సత్యనారాయణ,సిపిఎం నాయకులు ఓరుగంటి అంతయ్య, ఉప్పల సోమయ్య, గడ్డం ఎల్లయ్య, మడిపెద్ది యాదగిరి,సిపిఐ నాయకులు రాజారాం, కోట రామస్వామి, సి పి యూఎస్ ఐ మట్టపల్లి లింగయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు తడకమల్ల నాగమల్లు, తదితరులకు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

### నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శనివారం నిర్వహించిన బీసీ బంద్ విజయవంతమైంది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది.బీసీ బిల్లులు ఆమోదింపజేసి,బీజేపీ నేతలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం. రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది.రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు.బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలన్నారు.భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలనే అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది.సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్



ఏర్పాటు చేసి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టింది. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసింది. ఇది బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమములో నందికొండ మట్టారెడ్డి, ముంగిశివమారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్,అంకతి వెంకటరమణ, రాణిరమేష్,సతీష్,మెరుగు మధు,చర్క శ్రీను,ఆలంపల్లి కృష్ణ,కోట్ల సైదులు,మెరుగు శ్రీనివాస్,చంద్రశేఖర్,బోము హరి,కృష్ణయ్య ,యాదగిరి, ఏల్లేష్ ,జానీపాష,బొల్లెపల్లి జానయ్య, సైదులు,రవి, ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## కోదాడలో కదం తొక్కిన బీసీలు

### కోదాడలో బీసీ బంద్ విజయవంతం

కోదాడ టౌన్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి): బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం చేపట్టిన బంద్ శనివారం కోదాడలో విజయవంతమైంది. బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కోదాడలో కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, సిపిఐ, సిపిఎం,సిపిఐ ఎంఎల్ న్యూ






డెమోక్రసీ, పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన,మైనార్టీ, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి తరలివచ్చి షాపులను బందు చేయించి ధర్నా నిర్వహించారు. సమాజంలో 60 శాతం ఉన్న బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మినమేషాలు లెక్కబెట్టకుండా రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ధర్నా కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నాంపల్లి లో అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీల బంద్ విజయవంతం

**అన్యాయాన్ని సహిస్తాం- కానీ అవమానాన్ని సహించం**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్**

**42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలి**

**అన్ని పార్టీల నినాదం ఒక్కటే**

నాంపల్లి, అక్టోబర్,18(ప్రజా జ్యోతి): స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం నాంపల్లి మండల వ్యాప్తంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ ల బంద్ ను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపార సంస్థలు, పలు సంస్థలు స్వచ్ఛందంగా మూసేశారు. అనంతరం పలువురు నాయకులు బీసీల బంద్ నుద్దేశించి మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత హైకోర్టు స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకం. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇవ్వడం ,నోటిఫికేషన్ రావడంతో వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తారని తెలిపారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది. తీర్పు ఇస్తే మొదటి రోజు ఇవ్వాలి. కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించింది. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

అన్యాయాన్ని సహిస్తాం కానీ- అవమానాన్ని సహించం

42% బీసీల రిజర్వేషన్ కేసు రాజ్యాంగపరంగా బలంగా ఉంది రాజ్యాంగంలోని 243-డి-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది. దీని ప్రకారం జీవో జారీ చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభలో బిల్లు పాస్ అయింది. న్యాయ పరంగా కూడా జీవోకు బలం ఉంది. మండల కమిషన్ కేసు సందర్భంగా తొమ్మిది మంది జడ్జిల ధర్మాసనం తీర్పు ప్రకారం జనాభా లెక్కలు ఉంటే దానికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పింది.అగ్రకులాలకు రిజర్వేషన్లపై ఈ



కేసు 50% సీలింగ్ ఎత్తివేశారు. బీసీ కేసు ఎత్తివేయడానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయ రిజర్వేషన్లకు 50% సీలింగ్ కు అర్థం హేతుబద్ధత లేదు. ఎందుకంటే విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్లకు మెరిట్ దెబ్బతింటుందని వాదన చేసి 50% సీలింగ్ పెట్టారు. నిరక్షరాస్యులు కూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంది. అలాంటప్పుడు ఈ రాజకీయ రిజర్వేషన్లకు 50% నిబంధనకు ఎలాంటి హేతుబద్ధమైన కారణం లేదు. ఇది పూర్తిగా అసంబంధమైనది.

బీసీలంటే ఇంత చులకనా..?

బీసీల విషయంలో కోర్టు తీర్పు న్యాయం, ధర్మం ఆధారంగా కాకుండా కులాన్ని బట్టి తీర్పు ఇస్తారని అపవాదు ప్రజల్లో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని కులాలకు సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వాటా ఇవ్వాలి. అప్పుల్లో వాటా పంచుతున్నారు. మరి ఆస్తుల్లో సంపదలో, అధికారంలో వాటా ఎందుకివ్వరని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య చారి, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవ రాజు రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, సిపి(ఐ)ఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, బీజేవైఎం అధ్యక్షుడు నాంపల్లి సతీష్, యాదవ హక్కుల పోరాట కమిటీ మునుగోడు కార్యదర్శి యాదగిరి యాదవ్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ, మండల టిఆర్ఎస్ నాయకులు నక్క చంద్రశేఖర్, మండల యాదవ్ సంఘం అధ్యక్షుడు ఏడుకొండల్ యాదవ్, నాంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ బెల్ది సత్యం, బిజెపి మండల కార్యదర్శి మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు నరేష్, ఈదశేఖర్, నాయకులు నేతల్లా రాజు, కొండలు, ఉషారాణి, అరుణ, యాదగిరి ,అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## పుస్తెలతాడు చోరీకి యత్నం.. దేహశుద్ధి చేసిన స్థానికులు

నార్కట్ పల్లి, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి ): ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని బంగారు ఆభరణాలను ఎత్తుకు వెళుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఇటీవల నకిరేకల్ మండలానికి చెందిన ఓ మహిళ



మెడలో 5 తులాల పుస్తెలతాడు చోరీ జరిగినది. అది మరవక ముందే తాజాగా నార్కట్పల్లి మండలంలోని దాసరి గూడెం లో ఒంటరిగా ఉన్న మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు చోరీ యత్నించాడో దుండగుడు, అతన్ని స్థానికులు పట్టుకొని దేహ శుద్ధి చేసి నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి, దర్యాప్తును ప్రారంభించినట్లు స్థానిక ఎస్సై డి.క్రాంతి కుమార్ తెలిపారు.

## చింతపల్లిలో మిస్సింగ్ కేసు నమోదు

చింతపల్లి అక్టోబర్18 (ప్రజాజ్యోతి): చింతపల్లి మండలంలోని వ్యక్తి అదృశ్యం కావడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం అంతంపేట గ్రామానికి చెందిన పోలె కోటయ్య (42) తండ్రి అంజయ్య కొన్ని రోజులుగా మతిస్థిమితం సరిగ్గలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే కోటయ్య చింతపల్లి మండలంలో ఉన్న తన చెల్లె ఇంటికి వచ్చి ఎవరికి చెప్పకుండా ఈ నెల 11న చింతపల్లి మండల కేంద్రంలో ఆటో ఎక్కి ఎక్కడనో వెళ్ళిపోయాడని కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పై ఫొటోలో కనిపిస్తుం వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే 8712670230 ఈ నంబర్ కి సమాచారం ఇవ్వాలని కోరారు.



## బషీరాబాద్‌లో
# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**కమ్మర్‌పల్లి అక్టోబర్ 18,ప్రజాజ్యోతి.** కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని పశు వైద్యాధికారి డాక్టర్ వసంత్కుమార్ ప్రారంభించారు. గోజాతి, గేదేజాతి పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింద .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించుకోవాలని అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడడం వల్ల నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవడం ,పాల ఉత్పత్తి తగ్గిపోవడం ,చూడి పశువులు అబార్షన్లు అవడం ,వంటి లక్షణాలు ఏర్పడతాయి .కావున రైతులు ముందు జాగ్రత్త కొరకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు చేయించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు మరియు పశు వైద్య సిబ్బంది, సత్యం, స్పరన్ గోపాలమిత్ర, పాల్గొన్నారు.

## కమ్మర్‌పల్లి మండలంలో
# కల్తీ నూనెతో బొంగుల తయారీ: పట్టించుకోని అధికారులు





**కమ్మర్ పల్లి , అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలంలో కల్తీ ఆహార పదార్థాల తయారీ దందా జోరుగా సాగుతుంది, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బొంగులు,మురుకులు, రింగులు,కారా తయారీ చేస్తున్నారు. కొందరు వ్యక్తులు నాణ్యత లేని కల్తీ ఆయిల్ ఉపయోగించి ఈ బొంగులు మురుకులు తయారు చేస్తున్నారు.వీటిని శుభ్రత లేని స్థలంలో తయారు చేసి,తర్వాత ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి, ఎటువంటి బ్రాండ్ పేరు, తయారీ తేదీ, గడువు తేదీ, ఫుడ్ లైసెన్స్ వివరాలు లేకుండా స్థానిక కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఈ బొంగులు, మురుకులను ఆకర్షణీయమైన రూపంలో ప్యాక్ చేయడం వల్ల పిల్లలు వాటిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. అయితే వీటిలో నల్ల ఉప్పు, కారం పొడి, కల్తీ పదార్థాల వలన పిల్లలు, అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు ఈ అక్రమ కార్యకలాపాలను నిలిపివేయాలని,ఆహార కల్తీ నియంత్రణ శాఖ అధికారులు వెంటనే స్పందించి పరిశ్రమలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజారోగ్యాన్ని కాపాడడమే కాకుండా, నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా అధికార యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టాలనే స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రూరల్ మండలాల్లో బీసీ బందు సంపూర్ణం





**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 18 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ మండలాలైన రూరల్ మండలం, మోపాల్, జక్రాన్ పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ, మండలాల్లో దుకాణ సముదాయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు సంపూర్ణంగా బంద్ పాటించారు.నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలని ఉదయం నుండి దుకాణ సముదాయాలన్నీ మూసి ఉంచారు. ఉదయం పార్టీలకతీతంగా అన్ని పార్టీలు వారు బందులో పాల్గొన్నారు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలను బందు చేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ బిజెపి పార్టీ వారు బంధు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి మాజీ ఎంపీటీసీ మృతి



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 18** ఇందల్వాయి మండల పరిధిలోని తిర్మాన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జంగిడి లక్ష్మి పది రోజుల క్రితం పురుగుల మందు తాగడంతో ఆమె ప్రావర్థనను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక నిజామాబాద్ ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.గత రెండు రోజులుగా చికిత్స పొందుతున్న మాజీ ఎంపీటీసీ జంగిడి లక్ష్మి శనివారం అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందిందని ఎస్సై సందీప్ తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# బీసీల రిజర్వేషన్ అమలు చేయాలి

– ఎమ్మార్పీఎస్ నాయకుడు బంగారు రవి



**బీర్కూర్ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలం కేంద్రంలో నీ కామప్ప కూడలిలో బీసీ బందుకు బలపరుస్తూ.. బాన్సువాడ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ నాయకులు బంగారు రవి మాట్లాడుతూ.. నేడు బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ను విజయవంతంగా అమలు చేయడన్ని ఎమ్మార్పీఎస్ తరఫున బలపరుస్తున్నామని బంగారు రవి తెలిపారు ఎమ్మార్పీఎస్ తరఫున బీసీ సంఘాల 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి జేశారు. బీసీల రిజర్వేషన్ కొరకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించడం హర్షనియం అని అన్నారు బాన్సువాడ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ బంగారు రవి మాట్లాడుతూ.. నేడు బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ను విజయవంతంగా అమలు చేయడం జరిగిందని బీసీల రిజర్వేషన్ కొరకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించడం హర్షనియం అని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ సొసైటీ చైర్మన్



**నిజామాబాద్ రూరల్ అక్టోబర్ 18, ప్రజాజ్యోతి.** నిజామాబాద్ రూరల్ సిరికొండ సొసైటీ పరిధిలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు, చైర్మన్ చెల్లం. గంగాధర్ కలిసి ప్రారంభించారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ.. రైతు కష్టపడి పండించిన పంటను ఏ గ్రేట్ ధర 2389, కామన్ ధర 2369 క్వింటాలకు, పై ధర రావాలంటే తేమ శాతం 17 మించకుండా రాళ్లు గడ్డి లేకుండా చూసుకోవలసిన బాధ్యత రైతులదే అని అన్నారు. దళారుల నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మి రైతులు లబ్ధి పొందాలని అన్నారు. చైర్మన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క రైతు తమ వంతు బాధ్యతగా వడ్లను శుద్ధి చేసుకుని తీసుకువస్తే ఇబ్బందులు ఉండవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి మాట్లాడుతూ.. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి డబ్బులు పొందుకోవాలని అన్నారు. దళారులకు ఇస్తే మోసం జరిగే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్క రైతు గ్రహించి ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లో ధాన్యం అమ్మాలని సూచించారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించింది. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చెల్లం. గంగాధర్, వైస్ చైర్మన్ సాహిరి నర్సయ్య, తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు, సీఈఓ మొట్టల గిరి, సెంటర్ ఇన్చార్జి రాజేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, జిల్లా కార్యదర్శి గొల్ల ఎర్రన్న, కిసాన్ కేట్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సారెడ్డి, లియాకత్, డైరెక్టర్లు వంచె నరసింహారెడ్డి, అల్లిపురం లింగం, శ్రీమంతుల గంగవ్వ, బంగ్లా సంతోష్, గురజాల రమేష్, బాజన్న గారి బాబన్న, మాలవత్ గోవింద్, నాయిడి చిన్నారెడ్డి, జాగిరపు శ్రీలత, ఆయిత, ప్రకాష్, మైలారం గంగారెడ్డి తదితరులు రైతులు పాల్గొన్నారు.

# మండలంలో బీసీ బంద్ సంపూర్ణం

– బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం ఇవ్వాలి – మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా









**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 18** ఇందల్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పన కొరకు తలపెట్టిన బీసీ బందును విజయవంతం చేశారు. మండల కేంద్రంలో బీసీ బిల్లుకు బిసి బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని బిజెపి పార్టీ ఇన్సులకు న్యాయం చేయాలని మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న ఎస్ఐ సందీప్ సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న వారిని సముదాయించి ధర్నాను విరమింప చేశారు. బీసీ బంద్ ధర్నాకు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంపూర్ణ మద్దతును తెలిపారు.అనంతరం బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు ఇమ్మడి గోపి మాట్లాడుతూ బిసి 42 శాతం రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగబద్ధంగా అమలు చేసి తీరాల్సిందేనని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఇమ్మడి గోపి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ల అసెంబ్లీలో బిల్లు పెట్టించడానికి ప్రత్యేక కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టేసిన నేపథ్యంలో బీసీలు రగిలిపోతున్నారన్నారు. బిజెపి ఎంపీలు,నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బీసీల కొరకు ఎందుకు కొట్లాడటం లేదన్నారు. తెలంగాణలో బీసీ ఎంపీలందరూ ప్రధాని నరేంద్ర మోడీని కలిసి గవర్నర్ వద్ద ఉన్న బిల్లును ఆమోదింప చేసేలా ప్రయత్నం చేయాలని అన్నారు.బీసీల ఓట్లతో గెలిచిన మిమ్మల్ని బీసీ బిడ్డలు గమనిస్తున్నారన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజులలో బీసీ బిడ్డలే తమకు తగిన గుణపాఠం చెప్తారన్నారు. నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ బిసి బిల్లు పట్ల అమలుకు ఎలాంటి ప్రయత్నం చేయకుండా, బీసీలను మోసం చేస్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లు జీవో నెంబర్ 9ని వెంటనే గవర్నర్ వద్ద ఉన్న బిల్లును ఆమోదింప చేసేలా తెలంగాణ ఎంపీలు ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మోచ్చే గోపాల్,రాజు, మల్లేష్ రోహిత్ గౌడ్,కర్ణాకర్ శ్రీనివాస్ బైరయ్య ,తదితరులు పాల్గొన్నారు.

**బీసీ బందులో ప్రతిపక్ష పార్టీల ర్యాలీ**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కొరకే తలపెట్టిన బీసీ బందు కార్యక్రమంలో బిజెపి టీఆర్ఎస్ పార్టీలు పార్టీల నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే 42% బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆటంకం కల్పిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి బీసీలకు న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాయమాటలు చెప్పి బీసీ బిడ్డలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, నా ఇది రాజన్న,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిలివేరి గంగాదాస్,సీనియర్ నాయకులు పాశంకుమార్,రఘు, మాజీ ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, బైరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు విద్యార్థులకు
## ప్రశంస పత్రాలు, గోల్డ్ మెడల్స్
# నగదు పురస్కారాలు అందజేత



**బీర్కూరు, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండల కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు హైదరాబాద్ మున్నూరు కాపు ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో 90 శాతం మార్కులు పైగా సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, గోల్డ్ మెడల్స్‌తో పాటు ₹1,800 నుండి ₹2,000 వరకు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా హాజరైన మున్నూరు కాపు రిటైర్డ్ ఉపాధ్యాయులు మేకల విట్టల్ మాట్లాడుతూ, "మున్నూరు కాపు సమాజం క్షమా గుణం, దయాగుణం కలిగిన సమాజం. ఎల్లప్పుడూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా మెరిట్ సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుంది," అని అన్నారు. ఇకపై కూడా విద్యార్థుల ప్రతిభను గుర్తించి సహాయం అందించడానికి ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మున్నూరు కాపు కార్యవర్గం ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ, "దాదాపు 20 సంవత్సరాలుగా వెనుకబడిన మున్నూరు కాపు కుటుంబాలకు విద్యా రంగంలో సహాయ కార్యక్రమాలు చేపడుతున్నాం. చదవాలనే ఆసక్తి ఉన్నా ఆర్థిక ఇబ్బందుల వలన చదువు కొనసాగించలేని విద్యార్థులకు ట్రస్టు సహాయంతో అవకాశాలు కల్పించడం గర్వకారణం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు అధ్యక్షులు మేకల విట్టల్, ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, సొసైటీ చైర్మన్ ఇంగురాములు, ఉపాధ్యాయులు కంఠం శ్రీనివాస్, నారం వెంకటి, కార్యదర్శి ఏంగాయి సత్యం, మద్దూర్ నర్సింలు, మేకల గాలయ్య, మేకల సురేష్, లాడేగమ గంగాధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడానికి ట్రస్టు చేస్తున్న కృషి అందరిని ఆకట్టుకుంది. స్థానికంగా ఈ కార్యక్రమం ఆకర్షణగా నిలిచింది.

## మత్స్య సహకార
# సంఘం సభ్యులకే చేపల వేట హక్కు

– ఫిషరీస్ అధికారి హెచ్చరిక



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)** మత్స్య సహకార సంఘం సభ్యులకే చెరువుల్లో చేపలు పట్టే హక్కు ఉందని ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారి డోలిసింగ్ స్పష్టం చేశారు. చెరువుల్లో చేపల వేట హక్కులను దళారులకు లేదా ఇతరులకు అప్పగించడం చట్టవిరుద్ధమని ఆయన హెచ్చరించారు. అలాంటి ఘటనలు గుర్తించిన వెంటనే సంబంధిత సంఘాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మత్స్య సహకార సంఘాల ద్వారా మాత్రమే చేపల వేట కొనసాగించాలని, ప్రభుత్వం అందించే ప్రయోజనాలు కూడా సంఘ సభ్యులకే అందుతాయని తెలిపారు.

## కానిస్టేబుల్ అంతక్రియలో
# పాల్గొన్న ఐజీపీ నార్త్ తెలంగాణ సత్యనారాయణ

– పాడే మోసిన సిపి సాయి చైతన్య డీసీపీ బసవ రెడ్డి
– పోలీస్ అధికార లాంచనాల మధ్య సిసిఎస్ కానిస్టేబుల్ అంతక్రియల









**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 18 (ప్రజా జ్యోతి)** నిజామాబాదులో హత్యకు గురైన సిసిఎస్ కానిస్టేబుల్ ఈ ప్రమోద్ అంత్యక్రియలను పోలీస్ అధికార లాంఛనాల మధ్య శనివారం తన స్వగృహం 3 టౌన్ పరిధిలో గల న్యూ బ్యాంక్ కాలనీలో నివాళులర్పించారు. అనంతరం ఐ జి పి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు వారికి ధైర్యం చెప్పారు. కానిస్టేబుల్ ఈ ప్రమోద్ పాడెను మోసిన పోలీస్ కమిషనర్ ఐపీఎస్, పి సాయి చైతన్య, అడిషనల్ డీసీపీ బసవ రెడ్డి. పోలీస్ బ్యాండ్ మేళల మధ్య వైకుంఠధామం వరకు ర్యాలీగా వెళ్లి చివరిసారిగా అంత్యక్రియలలో తుపాకుల ను ఎక్కుపెట్టి గాలిలో కాల్పులు జరిపి నివాళులర్పించారు. అంత్యక్రియలో ఐ జి పి నార్త్ తెలంగాణ ఎస్. చంద్రశేఖర్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఐపీఎస్, పి. సాయి చైతన్య, అడిషనల్ డీసీపీ (అడ్మిన్)బసవ రెడ్డి, అదనపు డిసిపి (ఏఆర్) రామచంద్ర రావు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్ సి టి సి, సిసిఎస్, ఏసీపీలు, నగర సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, పోలీస్ వెల్ఫర్ సంఘం ప్రతినిధులు తదితరులు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# 21న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

– టీయుఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం బాన్స్ వాడ లో జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరఫున తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టి యు ఎఫ్ బలపరిచిన అభ్యర్థి సీనియర్ ఉద్యమకారుడు జూబ్లీహిల్స్ వాసి ఐన శ్రీ.బి.ఇంద్ర కుమార్ కు పోటికి నిలుపుతున్నారు ఈనెల 21న మంగళవారం రోజున నామినేషన్ దాఖలు చేస్తున్నాము ఈ కార్యక్రమానికి 33 జిల్లాల ఉద్యమకారులు అందరూ హాజరై మన తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యతను బలంగా చాటాలని కోరుతూ 33 జిల్లాలలోని అధ్యక్షులు కన్వీనర్లు కోకన్వీనర్లు మండల కన్వీనర్లు అధ్యక్షులు కోఆర్డినేటర్లు ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యత తీసుకొని తేదీ 21-10-2025 మంగళవారం రోజున ఉదయం 10 గంటల వరకు యూసుగూడలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకోవాలని కోరుచున్నాము అక్కడి నుండి ర్యాలీగా తరలి వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

# బీసీ బందు విజయవంతం

- 42 శాతం కోటా అమలు కోసం బిఆర్ఎస్ నిరసన రాస్తారోకో ధర్నా





**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 18:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బందు విజయవంతమైంది శనివారం నాడు మండల కేంద్రమైన కొల్చారంతో పాటు వ్యాపార కేంద్రమైన రంగంపేట తో పాటు మండల వ్యాప్తంగా వాణిజ వ్యాపార కేంద్రాలన్నీ స్వచ్ఛందంగా బంద్ చేసి మద్దతు ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెదక్ హైదరాబాద్ 765 డి జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దింతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా పోలీసులు చేరుకొని విరమింపచేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. బంద్ లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు సంతోష్ రావు,మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ మాజీ సర్పంచ్లు శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజా గౌడ్ చిట్యాల యాదయ్య, గోదావరి,నాయకులు నాగూరి మనోహర్, చిన్నారపు ప్రభాకర్,ముత్యం ప్రవీణ్, సాయిబాబాగౌడ్, గౌరీ శంకర్ ,చిన్నరాములు,చెన్నయ్య,నాగరాజు, పాంద్ర వెంకటేష్,ఆశన్న గారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీలకు రిజర్వేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- మండల పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్





**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 18 :** కొల్చారం మండల వ్యాప్తంగా బీసీల సంఘాల బందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ కొల్చారం మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాల కెనరా బ్యాంక్ ఏడుపాయల టీ జంక్షన్ దగ్గర గల వైన్ షాప్ మరియు ఇతర వ్యాపార సముదాయాలను బందు చేయించి బీసీ సంఘాలు తలపెట్టిన బందును విజయవంతం చేశారు. అలాగే పోతంశెట్టిపల్లి మరియు ఏడుపాయల టీ జంక్షన్, రంగంపేట గ్రామ వ్యాపార కేంద్రంగా ఉన్న వ్యాపార కేంద్రాలను బంద్ జేయించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ సంఘాల బందుకు మండల కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలుపటమే కాకుండా ప్రత్యేకంగా బందులో పాల్గొని బిసి సంఘాల ఐక్యత వర్ధిల్లాలని రేవంత్ రెడ్డి ఏదైతే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలో అట్టి రిజర్వేషన్ అమలు అయ్యేంతవరకు కూడా బీసీ సంఘాలన్ని కూడా ఏకతాటిపై ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా ఉండాలని కోరారు. రాహుల్ గాంధీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు అదేవిధంగా మాటిచ్చిన ప్రకారం 42% జీవో ఇచ్చి దాని అమలుపరిచే దిశగా బీసీల పట్ల చిత్తశుద్ధితో ఉంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.బందు లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్. మండల పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్,మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రం. కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ ఆశన్న గారి శ్రీశైలం. డాక్టర్ బాలరాజ్. అప్పాజీపల్లి గ్రామం మాజీ సర్పంచి సునిత వెంకట్ గౌడ్ ,పోతంశెట్టిపల్లి. మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు. రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిటి నాగరాజ్ ,యువజన కాంగ్రెస్ నాయకులు నెల్లి రాజు. గడ్డమీద మహేష్ ,గడ్డమీద శీను, దేవరాజ్. రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గొండ కృష్ణ ,మాజీ సర్పంచ్ బండి రమేష్ ,రాజు, వెంకట్ గౌడ్, వసురంతాండ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్, కొంగోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ గౌడ్, గంప లక్ష్మయ్య, లక్ష్మయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యాల్ కల్ బంద్



**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** శనివారం స్థానిక న్యాల్ కల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు బీసీ సంక్షేమ సంఘం న్యాల్ కల్ మండల అధ్యక్షులు భోజగౌండ శివరాజ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్య సంస్థలు దుకాణాలు ఇతర వ్యాపారాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన 42 % శాతం బీసీ రిజర్వేషన్ హామీని నిలబెట్టుకోవాలని, ఇచ్చిన హామీని అమలు చేసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి రాష్ట్ర ప్రజానీకానికి మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయక పోవడం కారణం గానే బీసీల “బంద్” కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బంద్ లో భాగంగా శాంతియుతం గా చేపట్టమని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వ నికి చిత్త శుద్ధి ఉంటే మీరు ఇచ్చిన బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ 42% ఇస్తాను. అన్న మాయమాటలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఈ రోజు బీసీలకు ముంచే ప్రయత్నం చేస్తున్నారు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మల్గి సర్పంచ్ బీసీ సంఘం విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జట్గొండ మారుతీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ మిర్జాపూర్ మాజీ సర్పంచ్ బీరప్ప చల్కి అశోక్ బీజేపీ మాజీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ బీజేపీ మండలం అధ్యక్షులు మల్లేష్ బీజేవైఎం మండలం అధ్యక్షులు విష్ణు పాటిల్ మండలం ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సతీష్ కులకర్ణి మైనారిటీ సభ్యులు అసిఫ్ నర్సప్ప లావేష్ పాటిల్ రాజు యాదవ్ పాండు తదితరులు ఉన్నారు.

# జహీరాబాద్‌లో కొనసగుతున్న బీసీ బంద్

- టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ జ్యోతి పండాల్ ఆధ్వర్యంలో, 42% బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ రాకుండా అడ్డుకున్న బీసీల మరియు తెలంగాణ ద్రోహి అయిన మాధవరెడ్డి దిష్టిబొమ్మను తగల బెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి పందాలు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలకు పైబడిన కూడా ఈ కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేస్తూ వచ్చింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూడా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందని జ్యోతి పండాల్ అన్నారు. బీసీల ఓట్ల కోసం రేవంత్ రెడ్డి నామమాత్రంగా జీవో ని రిలీజ్ చేసి మళ్లీ వాళ్ల వర్గానికి సంబంధించిన వ్యక్తి హైకోర్టులో కేసు వేసి బీసీల రిజర్వేషన్ అడ్డుకోవడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి గాని రేవంత్ రెడ్డి కి గాని ఎంత చతుర శుద్ధి ఉందో చాలా స్పష్టంగా అర్థమవుతుందని జ్యోతి పండగ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆదిల్, మెహిన్ పటేల్, మహమ్మద్ ఆసీస్, షోహెద్, మహమ్మద్ ఒకే, ఇక్రమ్, మహమ్మద్ మోసిన్, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ ముజ్జు, మహమ్మద్ కుతుబుద్దీన్, మహమ్మద్ రిజ్వాన్, విజయ లక్ష్మీ, బిస్మిల్లా, అంజమ్మ, స్వీటీ, అంజన్న, కళావతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ ప్రశాంతం

- మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ
- బీసీలకు న్యాయంచేయగల శక్తి ఒక్క కాంగ్రెస్ కే ఉందని మాజీమంత్రి డాఏ చంద్ర శేఖర్ స్పష్టం



**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** బీసీ కులాల హక్కుల సాధన కోసం చేపట్టిన బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. మాజీమంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ సరైనదే కాకుండా సమాజానికి సమానత్వం తీసుకు వచ్చే అడుగుగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో వర్గాలు తమ హక్కుల కోసం పోరాడినా, నిజమైన న్యాయం మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మొద లైందని ఆయన గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేశారు. ఇది బీసీల హక్కులను చట్టపరంగా గుర్తించిన చారిత్రాత్మక నిర్ణయం,” అని డా. చంద్రశేఖర్ అన్నారు. అయితే ఆ తీర్మానం గవర్నర్, రాష్ట్రపతికి పంపిన తర్వాత కూడా ఆమోదం ఇవ్వకపోవడం బీసీలకు పెద్ద అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీసీల పట్ల ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న వారు వాస్తవానికి కపట ప్రేమ చూపిస్తున్నారు. కానీ బీసీలకు నిజమైన మద్దతు, నిజమైన న్యాయం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం, అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వడం ఖాయం. పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ఎప్పుడూ వెనకడుగు వేయదు, అని ఇన్‌చార్జ్ డా. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. అలాగే బీసీ సమాజం ఈ బంద్‌ను శాంతియుతంగా నిర్వహించి తమ హక్కులను సాధించుకునే దిశగా ఒక్కటిగా ముందుకు వచ్చారని, “ఇది కేవలం బంద్ కాదు, బీసీ సమాజ గౌరవాన్ని కాపాడుకునే ఉద్యమం. సమాజంలో సమా నత్వం కోసం, మన భవిష్యత్తు తరాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించుకోవడానికి ఈ పోరాటం అవసరం అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తోంది. బీసీ రిజర్వేషన్ల అమలుతో ఆ సమాజం నిజమైన సామాజిక న్యాయం పొందుతుంది,” అని తెలిపారు.

# తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు బీసీల బంద్ విజయవంతం



**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పట్టణంలో మోటార్ సైకిళ్ళ పై తిరుగుతూ బంద్ కు సహకరిం చాల్సిందిగా దుకాణ దారులను వ్యాపారస్తు లను కోరడంతో తమ తమ దుకాణాలను మూసి వేసి బంద్ కు మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన తర్వాత తానే కోర్టులో కేసులు వేయించి స్టే తెచ్చుకున్న తీరు ప్రజలను మోసం చేసే దానికి నిదర్శన మని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీరుపై బీసీ జేఏసీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బంద్‌లో భాగంగా పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిములు ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, అమీత్ కుమార్ షికారి గోపాల్, బరూర్ దత్తాత్రి, శంకర్ సాగర్, రాజు శంకర్ బిసి జేఏసీ నాయకులు పెద్దగొల్ల నారాయణ హుగ్గెల్లి రాములు కొండా పురం నర్సిములు విశ్వనాథ్ యాదవ్ బిసి మైనారిటీ నాయకులు ఇమ్రాన్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్ సుధీర్ బండారి మాదీనం శివ ప్రసాద్ బిసి సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఎఫ్ఎమ్ఐ ఎస్ పోర్టర్‌లో నమోధు చేయాలి

జిల్లా ఖజానా అధికారి అనిల్ కుమార్ మరాఠీ



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 18 :** మెదక్ జిల్లా అధికారులకు మరియు డి డి ఓ లకు తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి మీ పరిధిలో గల శాశ్వత మరియు తాత్కాలిక ఉద్యోగుల ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్, పాన్ కార్డ్, ఇ-మెల్, తదితర వివరములు తప్పనిసరిగా అక్టోబర్ 25 లోపు %×ఖీవీ×ూ% పోర్టర్ లో నమోధు చేయగలరని మెదక్ జిల్లా ఖజానా అధికారి అనిల్ కుమార్ మరాఠీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లేనియడల అక్టోబర్ మాసమునకు సంబందించిన జీతము/గౌరవ వేతనము అంగీకరించబడ దని పేర్కొన్నారు.

# బీజేపీ కాంగ్రెస్ డ్రామాలో నలిగిపోతున్న బీసీలు

- బీసీ బందూకు సంపూర్ణ మద్దతు మాల మహానాడు అధ్యక్షులు విశ్వనాథ్ మిత్రపక్షాలు



**నారాయణఖేడ్ అక్టోబర్ 18 ప్రజాజ్యోతి** బీసీ బందు రాష్ట్రవ్యాప్తం పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో మాల మానాడు కార్యకర్తలు నాయకులు, మిత్రపక్షాలు సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో సంపూర్ణ బంధు విజయవంతమైందని ఖేడ్ నియోజక వర్గ అధ్యక్షుడు విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా మాలమహానాడు అధ్యక్షులు విశ్వనాథ్ మాట్లాడుతూ...., బీసీల రిజర్వేషన్లు పెంపు కొరకు బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీసీ లను మోసం చేస్తున్నాయని తెలిపారు.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన రిజర్వేషన్ మార్పుచేర్పు అనేది.రాష్ట్ర అసెంబ్లీ కి లేదని, తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో తేవడం హాస్య పదమేనన్నారు.పార్లమెంట్ ద్వారా చట్టం చేసి రాష్ట్రపతి ఆమోదించి, 9త్ షెడ్యూల్ లో మార్పు చేసి రిజర్వేషన్ పెంచాలి గాని వోట్ బ్యాంక్ రాజ్యకీయలద్వారా రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు.బీజేపీ డ్రామా ,కాంగ్రెస్ ఆడే డ్రామాలో బీసీ లు మోసపోతుండడం బాధాకరం అన్నారు.బీసీ లీడర్లు అందరూ చెరో పార్టీ కండువా వేసుకొని పార్టీ కోసం ధర్నాచేస్తే రిజర్వేషన్ రావని.ప్రజా ఉద్యమం గా మలిచి,పోరాడాలన్నారు. రాజ్యాంగం నిర్మాతలు 1950 నుండి 1960 వరకు రిజర్వేషన్ 10యేండ్లు ఇచ్చారని,రాజ్యాంగం8వ సవరణ ద్వారా 1970 నుండి 1980 వరకు మరో 10యేండ్లు పొడిగించారన్నారు.45 సవరణ ద్వారా 1990 వరకు రిజర్వేషన్ పొడిగించారని,106వ రాజ్యాంగ సవరణ చట్టం 2023 నుండి మహిళలకు 33% రిజర్వేషన్ ఇచ్చారన్నారు. ప్రస్తుత రిజర్వేషన్ ఈ డబ్లు ఎస్ కు 10%బీసీ లకు 27%ఎ స్సీ లకు 15%ఎస్ టి లకు 7.5% మొత్తం 59.5% రిజర్వేషన్ అమలులో ఉన్నాయన్నారు. 50%మించొద్దు అని ఉన్న పార్లమెంట్లో చట్టం తేకుండా మధ్యంతరంగా జీవోలు తెస్తే హై కోర్ట్ కొట్టేసినదన్నారు. అనంతరం సుప్రీమ్ కోర్టు కొట్టేసినదని, ప్రభుత్వం మొండివైఖరి మార్చుకొని ఎన్నికలకు వెళ్లాలని, బీజేపీ,డ్రామా ఆపాలని ప్రజాసంఘాలు కోరుకుంటున్నాయన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. కొందరు నాయకులు రిజర్వేషన్లను తప్పుదారి పట్టిస్తున్నారని బీసీ నాయకుడు ఆర్ కృష్ణయ్య, బిజెపి ఆఫీస్ లో మీటింగ్ పెడతాడు, జాజుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మీటింగ్ పెడతారు, ఇలా బీసీ నాయకులు పార్టీ కండువాలు వేసుకొని ధర్నా చేస్తే 42% రిజర్వేషన్ ఎట్లా వస్తుందో చెప్పాలని మాల మహానాడు నాయకుడు విశ్వనాథ్ ప్రశ్నించారు. ఎవరికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్నారు కాంగ్రెస్ బిజెపి లీడర్లకే అర్థం కావడం లేదని ఇప్పటికైనా నాయకులు ప్రజలను మోసం చేయడం ఆపివేసి న్యాయపరంగా పోరాడాలని మాల మహానాడు నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు విశ్వనాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్,నర్సింలు, సిపిఐ నాయకులు, ఆనంద్,బి ఎస్ పి నాయకులు పండరి, ప్రజా సంఘాల నాయకులు నర్సింలు, కన్సీరామ్, అశోక్, సతీష్,

# మృతుడు కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

మండల మాజీ ప్రతినిధులు



**మర్కూక్ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన లెంకలరాజమల్లు ప్రమాదవశాత్తు ములుగు వద్ద రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,మ్యకల శ్రీనివాస్,జుట్టు సుధాకర్,చెక్కలి రాములు,మహేష్,దుర్గేష్, కనకయ్య,కిష్టయ్యలతో కలిసి అందజేశారు.

## బీసీ బంద్ సక్సెస్



**ఎల్బీనగర్, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి ప్రతినిధి :** రాష్ట్ర బీసీ జేఏసీ బంద్ పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం లోని చంపాపేట్ డివిజన్ లో బీసీ బంద్ కార్యక్రమం పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు బిసి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్య గౌడ్ సుంకోజు కృష్ణమాచారి చీర శ్రీనివాస్ గోపాల్ ముదిరాజ్ చేగోని మల్లేష్ గౌడ్ రాఘవాచారి గ్యారాల ప్రవీణ్ గౌడ్ గ్యారాల శ్రీకాంత్ గౌడ్ గండికోట శ్రీనాథ్ శ్రీకాంత్ జగదీష్ గౌడ్ చందు యాదవ్ టవర్ శ్రీనివాస్ కొండ యాదగిరి రాజేష్ యాదవ్ నోముల రవీందర్ గౌడ్, లింగాల దశరథ్ గౌడ్ చేగోని శ్రీధర్ గౌడ్ చీర తిరుమలేష్ సాయి నికేష్ పసుపులేటి అశోక్ గౌడ్ గౌని అనసూయ గౌడ్ లతా గౌడ్ జక్కా సందీప్ రఘు గౌడ్ పాముల మల్లేష్ భాను ప్రకాష్ రెడ్డి రామ్ లక్ష్మణ్ వసంత్ ఆంజనేయులు చారి మొదలగు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం

**- సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం**



**ఎల్బీనగర్, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి ప్రతినిధి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ శనివారం ఎల్బీనగర్ చౌరస్తా వద్ద విజయవంతమైంది. కాంగ్రెస్ బీఆర్ఎస్, బిజెపి, సిపిఐలతో పాటు పార్టీలు బంద్కు సంపూర్ణ మద్దతు ఇచ్చాయి. ఈ సందర్భంగా బొమ్మ రఘురాం మాట్లాడుతూ చట్టసభలలో 42 శాతం వచ్చేంతవరకు మా ఉద్యమం ఆగదని ఈ సందర్భంగా అన్నారు జనాభా దామాషా ప్రకారం మేం ఎంతో మాకు అంత వాటా దక్కాలని అన్నారు అనంతరం భారీ ర్యాలీలో పాల్గొని వ్యాపార వాణిజ్య సంస్థలు, హోటల్లు స్వచ్ఛందంగా మూసి ఉంచారు. ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు ఆయా పార్టీల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి గౌడ్ కొండల్ గౌడ్ నారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## డమ్ అండ్ డెఫ్ స్కూల్‌లో విఫర్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు



**సికింద్రాబాద్, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** మారేడ్పల్లిలోని ఓరల్ స్కూల్ ఫర్ డమ్ అండ్ డెఫ్ లో టీం "వి ఫర్ యు ఫౌండేషన్" ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్ బాక్సులు మరియు క్రాకర్స్ పంపిణీ చేస్తూ వారితో కలిసి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రఘునందన్ మామిళ్లపల్లె, లక్ష్మీ హాజరై పిల్లలతో పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ భానుమతి సుంకరి, అధ్యక్షుడు బేతి భాస్కర్, ప్రధాన కార్యదర్శి రామ్ సుంకరి, సభ్యులు శాన్వీ, తన్వి, సమృద్ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆనందాన్ని పంచుకోవడం ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## చెరువుల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**- చెరువుల అభివృద్ధికి 4.6 కోట్లు మంజూరు**



**బాలాపూర్ అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్, బడంగ్ పేట్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలో గల చందనం చెరువు, పెద్ద చెరువుల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి త్వరతగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె చందనం చెరువును సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం చెరువుల అభివృద్ధి కోసం ప్రపోజల్ పెట్టగా చెరువుల అభివృద్ధికి గాను శుక్రవారం 4.6 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల చందనం చెరువుకు రూ.2 కోట్ల 80 లక్షలు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద చెరువుకు 1 కోటి 80 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు.చందనం చెరువులో డ్రైనేజ్ నీరు చేరకూడదు. చెరువుకట్ట లోపటి భాగాన గ్రైనేట్ పరిచి , పరిసర ప్రాంతంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలనీ. కాలి నడకదారులకు రాత్రి వేళల్లో ఇబ్బంది కలగకుండా లైటింగ్ మరమతులు, రోడ్డుపై కంకర తేలిన ప్రదేశంలో గ్రావెల్తో పూడ్చిలన్నారు. చెరువు వద్ద విరిగిపోయిన గ్రిల్ను మరమ్మతు చేయించి రంగులు వేయించాలన్నారు. పిల్లల క్రీడా ప్రాంగణంలోని ఆట సామాగ్రిని మరమ్మతు చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని సూచించారు. వర్షాకాలంలో కాలినడకదారులకి ఇబ్బంది లేకుండా షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. దోమల ఉధృతి అధికంగా ఉన్న నేపథ్యంలో తక్షణమే ఫాగింగ్ నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యం దృష్ట్యా పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలి" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిఈ వేణుగోపాల్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్,నాయకులు సిద్దాల అంజయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం - ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్ చేస్తూ శనివారం నిర్వహించిన బంద్కు మద్దతు తెలుపుతూ ర్యాలీ, నిరసన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, బీసీ వర్గాల సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలనే బీసీల న్యాయమైన డిమాండ్కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనేది రాహుల్ గాంధీ కల అని, రిజర్వేషన్లు సాధించేందుకు ఎంతటి పోరాటమైనా చేస్తామని అన్నారు. అదేవిధంగా బీసీలకు 42? రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించబడిందని, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న ఎన్డీఏ కూటమికి చెందిన ఎంపీలు పాల్గొన్నారని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ద్వారా ప్రజలను నేరుగా కలుసుకొని వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను పరిశీలించారని, ఈ అనుభవాల ఆధారంగా బీసీలకు రాజకీయ, ఆర్థిక,విద్యాపరంగా రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు అని తెలిపారు. అందుకు తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్గా చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే, కేంద్రంలో మోడీని గద్దె దించి, రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసుకుని ఆ 42% రిజర్వేషన్లను అమలు చేయిస్తాం" అని తెలిపారు.

## బీసీ బంద్ విజయవంతం

**- బీసీ బంద్ సంఘీభావం తెలిపిన ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాలు**

**- బందులో పాల్గొన్న ఆయా పార్టీల బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ నాయకులు**



**వికారాబాద్ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా తాండూర్, కొడంగల్, పరిగి నియోజకవర్గాలతో పాటు మండల కేంద్రాలలో బీసీ బందు సంపూర్ణంగా విజయవంతం అయింది. ఈ నేపథ్యంలో వికారాబాద్ బందు కార్యక్రమానికి గత వారం రోజుల నుండి నాయకత్వం వహించిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిసె లక్ష్మణ్, వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే యాదగిరి యాదవ్ చొరవ తీసుకొని అన్ని పార్టీల నాయకులతోపాటు అన్ని వర్గాల, సంఘాల వ్యక్తులతో మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటూ బంధు కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా సంపూర్ణంగా శాంతియుతంగా దిగ్విజయం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్ వచ్చే వరకు, విధివిధానాలు లేని, యుద్ధ ప్రాతిపదికన తీసుకువచ్చిన, బీసీ కులాలకు అన్యాయం చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రద్దు అయ్యే వరకు ఈ ఉద్యమాన్ని ఆపేదే లేదని వారు పేర్కొన్నారు. అన్ని పార్టీలు బీసీ బందులో పాల్గొన్నాయి అని అందరంటున్నారు ఎవరికి వ్యతిరేకంగా ఈ ధర్నా చేసినట్లు ఎందుకోసం చేసినట్లు అని పలువురు సర్వత్ర వ్యాఖ్యానాలు చేస్తున్నారు. అన్ని పార్టీలలో అన్ని వ్యవస్థలలో బీసీ కులాలకు చెందిన వ్యక్తులు ఉన్నారు వారందరూ తమకు తమ జాతికి అన్యాయం జరుగుతుందని తాము ఏ పార్టీలో ఉన్నా తమ జాతికే అన్యాయం జరిగితే పార్టీలు, పార్టీల ఎజెండాలను పక్కనపెట్టి కేవలం బీసీ కులాల ఎజెండాను మాత్రమే ప్రధాన అంశంగా తీసుకొని ముందుకు సాగుతామని అందుకోసమే బీసీ కులాల ఐక్య వేదికను ఏర్పాటు చేసుకొని ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని వారు పేర్కొన్నారు. బీసీలకు న్యాయం చేయాల్సింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటు రాష్ట్ర దేశ అత్యున్నత న్యాయస్థానాలపై కూడా ఉన్నదని వారికి మా గోడు చేరేవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. కేవలం మాకు జరుగుతున్న అన్యాయం గురించి భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా మా బీసీ కులాలకు అన్యాయం జరుగుతుందని భావించి ఈ రోజు నాడు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కి గొంతెత్తేమని పేర్కొన్నారు. రాజకీయాల కోసం ఈ బంద్ చేయడం లేదు బీసీ జాతి బవితవ్యం కోసం, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, విద్య,వైద్య, సామాజికంగా, న్యాయపరంగా మేమెంతో మాకంత అనే ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.దాదాపు బిసి కులాలు 119 వరకు ఉన్నాయని, ఇందులో కొన్ని కులాల వరకే అన్ని రంగాలలో అరకొర ఆదరణ లభిస్తుందని, అయితే అన్ని కులాలలో ఏబిసి వర్గీకరణ చేసి అందరికీ రిజర్వేషన్లు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని వారు పేర్కొన్నారు. గత డెబ్బై సంవత్సరాలుగా తమ బతుకులలో ఎలాంటి మార్పులు లేవని వారు ఆవేదన వ్యక్తం. ఈ కార్యక్రమానికి విచ్చేసి బందుకు సహకరించిన వ్యాపారస్తులు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యలకు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యల సంఘం నాయకులు నాగయ్య, శేఖర్, బీసీ సంఘాల నాయకులు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బిజెపి పార్టీ శివరాజు, వడ్ల నందు, కాంగ్రెస్ పార్టీ నుండి ఔటి రాజశేఖర్ అడ్వకేట్ లక్ష్మణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నుండి పట్టణ అధ్యక్షుడు గోపాల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ నుంచి జిల్లా అధ్యక్షులు ఆనంద్, సిపిఐ గోపాల్ రెడ్డి మహిపాల్, బీసీ సంఘాల నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మణ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్ కురుమ, కృష్ణ ఎక్స్ కౌన్సిలర్, బోండాల శ్రీను , మాజీ సర్పంచ్ కొంపల్లి శ్రీనివాస్, అంజయ్య ఎంపిటిసి అంజయ్య మాజీ సర్పంచ్ వెంకట దాసు బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేయడం జరిగింది.

## రాజకీయ పార్టీలను ఎండగడతాం

**- ఎల్బీనగర్ బీసీ బందు సక్సెస్**

**- గంటలకొద్దీ భారీగా ట్రాఫిక్**

**- జస్టిస్ ఈశ్వరయ్య, టి.చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్. విశారధన్ మహారాజు**



**ఎల్బీనగర్ అక్టోబర్ 18 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని జాతీయ బీసీ కమీషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బంద్ శనివారం నాడు జరిగింది. ఎల్ బి నగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద రాస్తారోకో చేస్తున్న బీసీ ఉద్యమకారులకు మద్దతు పలికి మాట్లాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నాయి అని తెలిపారు. ఈ పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరించి రిజర్వేషన్లను బీసీలకు దక్కకుండా చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీలు చేస్తున్న మోసాలపై బీసీ సమాజం మేలుకోవాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ చైర్మన్ టి. చిరంజీవులు మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న బంద్ అత్యంత చారిత్రాత్మకమైనదని అన్నారు. బీసీలకు జరుగుతున్న నష్టం ఇక సహించేది లేదని చెప్పారు. అన్ని రంగాల్లో బీసీలకు వాటా సాధించేంతవరకు రాజ్యాధికారం పోరాటాలు చేస్తామని చెప్పారు. రాజకీయ పార్టీలు బీసీల పట్ల తమ కపట వైఖరి మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించి తాగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అలాగే విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ తామెందుకు బందులో పాల్గొంటున్నామో తెలిపారు. బీసీ బంద్ న్యాయ బద్దమైన బంధు అని అందరూ స్వచ్ఛందముగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డులోని అన్ని దుకాణాలను ఉద్యమకారులు మూసి వేయించి బంధు పాటించారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిర్వహించిన రాస్తారోకోతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ ఉద్యమ నేతలు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు, కె.వి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, ఎర్రమాద వెంకన్న నేత, బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు అయిలి వెంకన్న గౌడ్, దుర్గయ్య గౌడ్, తెలంగాణ బీసీ లాయర్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం దేవరాజ్ గౌడ్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం, లతో పాటు బైరి శేఖర్ విశ్వనాథుల పుష్పగిరి, పాండురంగాచారి, శ్రీకాంత్, అనిల్, ఉపేంద్ర యాదవ్, బొల్లంపల్లి ఆంజనేయులు, శ్యామ్ యాదవ్, కొండల్ గౌడ్, గోర శ్యాం సుందర్ గౌడ్, మద్దతు ప్రకటించిన ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ మాదిగ, నక్క యదీశ్వర్, రామ్ నరసింహ గౌడ్, బొంగు రఘు గౌడ్, పాలకూరి అశోక్, సింగారం శ్రీనివాస్ గౌడ్, నారాయణ, బొమ్మ దశరథ నేత, యాదగిరి నేత, అయితగోని రాఘవేందర్, వాసు కె యాదవ్, అడ్వకేట్లు నరసింహ, విష్ణు, మహేష్ గ్యార నరసింహ లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై సవతి ప్రేమ చూపుతున్న సీఎం రేవంత్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు వచ్చే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై సీఎం రేవంత్ రెడ్డి సవతి ప్రేమ చూపుతున్నాడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువ నాయకులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో శనివారం బీసీ సంఘాల బంద్ పిలుపునందుకొని హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి పై ధర్నా చేపట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీసులు వారిని అడ్డుకున్నారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలి సాక్షిగా నాడు తమ నాయకుడు తీన్మార్ మల్లన్న ఈ బిల్లు ద్వారా 42 శాతం రిజర్వేషన్ అమలవుతుందా అంటూ ఆరోజే అనుమానం వ్యక్తం చేశారన్నారు. నాడు కెసిఆర్ ప్రభుత్వం నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి బీసీలకు నమ్మకద్రోహం చేశారని ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 79 సంవత్సరాలుగా బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పుట్టిందే బీసీల ఆత్మగౌరవ కోసం అన్నారు.కొన్ని వర్గాల చేతుల్లోనే అధికారం ఉంటుందన్నారు, బీసీలకు సమన్యాయం సామాజిక న్యాయం కరువైందన్నారు. విద్య, వైద్యం, మీడియా, ఫార్మా కంపెనీలు,ఇలా అన్ని వారి గుప్పిట్లోనే ఉన్నాయన్నారు. దేశంలో 95 శాతం జనాభా కలిగిన మనము ఐదు శాతం ఉన్న వారికి అధికారాన్ని కట్టబెట్టి వాళ్ల దగ్గర అడుక్కునే పరిస్థితి మనకు దాపురించిందన్నారు. ఈ పరిస్థితిని తిప్పికొట్టేందుకు బీసీలందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల ప్రవీణ్, కిరణ్ ముదిరాజ్, పాకాల నరసింహ, కంభంపాటి రమేష్, మల్లికార్జున్, శ్రీనివాస్ యాదవ్, గజ్జ శ్రీనివాస్ గౌడ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి కూతురు జన్మదిన వేడుకలు.




**మోమిన్ పేట్ అక్టోబర్ 18( ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని చీమలదరి గ్రామానికి చెందిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి కూతురు క్రితన్య రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని హెల్ప్ ఆల్ సొసైటీలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని హెల్ప్ ఆల్ సొసైటీలోని విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు, అనంతరం విద్యార్థులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల మధ్య తన కూతురు జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో పేద విద్యార్థుల మధ్య జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, హనుమంతు హెల్ప్ ఆల్ సొసైటీ, సుందర్ ,తదితరులు ఉన్నారు.

## ధారూర్ మండలం కురుమ సంఘం అధ్యక్షులుగా కుర్వ నరసింహులు



**ధారూర్ అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కురుమ సంఘం నాయకులు జైదుపల్లి గోపాల్,ప్యాట నర్సిములు, మండల మాజీ అభివృద్ధి అధికారి గౌర్య వెంకటేశం ఆధ్వర్యంలో శనివారం నాడు మండల కేంద్రంలో కురుమ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ధారూర్ మండల అధ్యక్షులుగా కుర్వ నర్సిములు, (ఆవుసుపల్లి) గౌరవ అధ్యక్షులుగా కుర్వ చంద్రయ్య, (గడ్డమీది గంగారం)ఉపాధ్యక్షులుగా కుర్వ మల్లేశం (మోమిన్కు ర్థు)కుర్వరాము (నాగసముందర్)కుర్వ బిచ్చన్న(హరిదాసు పల్లి) ప్రధాన కార్యదర్శిగా కుర్వ ప్రశాంత్ కుమార్ (ఎబ్బనూర్)ప్రధాన కార్య దర్శిగా కుర్వ మహేష్(ధారూర్)సలహా కార్యదర్శి కుర్వ సంగమేష్, (కుక్కింద) కోశాధికారిగా కుర్వ రాజు(నర్సాపూర్)కార్యవర్గ సభ్యులుగా కుర్వ బీరప్ప, (కుక్కింద)కుర్వ బాల్ రాజు(మోమిన్ కలాన్)కుర్వ సాయిలు (ఎబ్బనూర్) సలహాదారులుగా జె.నర్సింలు, కుర్వ శ్రీశైలం,కుర్వ అనంతయ్య, కుర్వ సుధాకర్, కుర్వ మల్లేశం, కుర్వ రాజు,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,

## బీసీలకు 42 శాతం వెంటనే అమలు చేయాలి

**- ఎల్బీనగర్ పెరక సంఘం అధ్యక్షులు సుందర వీర భాస్కర్**



**ఎల్బీనగర్, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి ప్రతినిధి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే కేంద్ర ప్రభుత్వం నైన్త్ షెడ్యూల్లో చేర్చాలి అని ఎల్బీనగర్ పెరక సంఘం అధ్యక్షులు సుందర వీర భాస్కర్ డిమాండ్ చేశారు బీసీల అయినటువంటి మేము జనాభాలో 60 శాతం ఉన్న చట్టసభలలో మాకు రిజర్వేషన్లు ఇవ్వాలని తెలంగాణ లో బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది జనాభా తమాషా ప్రకారం మేమె ఎంతో మాకు అంత వాట ఇవ్వాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం పిలుపుమేరకు ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన బందులో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు బీసీ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు బీసీలకు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. తక్షణమే బిల్లు ఆమోదానికి కృషి చేయాలని కోరారు ర్యాలీలు నిర్వహించి బందు చేసి వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో రవికుమార్ లక్ష్మీనారాయణ వినయ్ కుమార్ మహేష్ శ్రీనివాస్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ బంద్‌కు నాయి బ్రాహ్మణ రాష్ట్ర సంఘం జేఏసీ పూర్తి మద్దతు




**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో శనివారం బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ విజయవంతం అయింది.బీసీ బంద్ కు నాయి బ్రాహ్మణ రాష్ట్ర సంఘం జేఏసీ తమ పూర్తి మద్దతు తెలుపుతూ విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ లో బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సంఘాల సమైక్య పిలుపును అందుకొని అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులతో, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పరిధిలోని హయత్ నగర్ వనస్థలిపురం ఎల్బీనగర్ గడ్డి అన్నారం చైతన్యపురి తార్నాక నాయి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణులు తమ షాపులను స్వచ్ఛందంగా మూసివేసి స్వయంగా బంద్ లో పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీసీలకు కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు మీరిచ్చే బిక్ష కాదని అది బీసీల హక్కు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిష్టయ్య, శ్రీను, ఆనంద్, శ్రీకాంత్, సంతోష్, సందీప్, మహేందర్, రాము, సదానంద్, శేఖర్, రాజు, శివ, నరేష్, వీరు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్ కు జగిత్యాల జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ న్యాయవాదుల సంపూర్ణ మద్దతు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి
తెలంగాణ వ్యాప్తంగాబీసీ రిజర్వేషన్ బిల్ మద్దతుగా 42% రిజర్వేషన్ బీసీ లకు కల్పించాలని చట్టసభలలో రాష్ట్రమంతట బీసీ రిజర్వేషన్ ఉండాలని ఏకగ్రీవ తీర్మానం అసెంబ్లీలో ఆమోదించిన రాజ్యాంగపర సమస్యలు ఉన్నాయని బిల్ లో సమస్యలు ఉన్నాయని రిజర్వేషన్ను తాత్కాలికంగా గా



నిలుపుదల చేసారు. అందుకు ఈ బిల్ పెండింగ్ లో ఉన్నందున ఇట్టి బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని రాజ్యాంగపరమైన చి క్కులను తొలగించి బీసీలకు న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజలు బందుకు పిలుపునిచ్చారు.ఈ బంద్ మద్దతు టిపిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంటరీ కోఆర్డినేటర్ గుంట జగదీశ్వర్ టిపిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్పీ సుబ్రమణ్యం టీపీసీసీ లీ గల్ సెల్ జిల్లా చైర్మన్ మొహమ్మద్ సలీం, మారుతీ లీగల్ సెల్ సభ్యులు,న్యాయవాదులు నర్సయ్య,రాజన్న,సతీష్, రాజేందర్,లక్ష్మినారాయణ,శేషి వరుణ్,సాయి,అమరేందర్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కలిసిన శ్రీ ఆంజనేయ వ్యాయామశాల కమిటీ సభ్యులు

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి
జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను శనివారం రోజున కలిసి నూతన వ్యాయామశాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన వ్యాయామశాల సొసైటీ సభ్యులు. ఈనెల 2025 అక్టోబర్ 29 బుధవారం రోజున ఉదయం 11:00 గంటలకు శ్రీ ఆంజనేయ వ్యాయామశాల ప్రారంభోత్సవం సందర్భంగా



ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని అదే రోజున జరిగే హనుమంతుని విగ్రహ ప్రతిష్ఠ,హోమం,అన్నప్రసాదం కార్యక్రమానికి తప్పక విచ్చేయాలని యువతకు మన ప్రాచీణ కలలు అయినటువంటి కుస్తీ , కర్ర సాము,కత్తి సాము వంటి అరుదైన భారతీయ ప్రాచీన కలల గురించి నేటి యువతకు మంచి సందేశం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జుంబర్తి రాజ్ కుమార్,చాంద్ పాషా, సీనియర్ నాయకులు ఆరుమూళ్ళ పవన్ చంద పృథ్వీధర్,శ్రీ ఆంజనేయ వ్యాయాంశాల జగిత్యాల సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నీలగిరి వికాస్ రావు ,ప్రధాన కార్యదర్శి శ్రీ ఎదురుగట్ల పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాసమాచార ,పౌరసంబంధాల అధికారిగా(డిపిఆర్వో) బాధ్యతలు స్వీకరించిన పల్లికొండ నరేష్...

జగిత్యాలప్రతినిధి, అక్టోబర్18 (ప్రజాజ్యోతి)..

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల (డిపిఆర్వో) కార్యాలయంలో శనివారం రోజున జిల్లా అధికారిగా జెడ్పి డిప్యూటీ సిఈవో పల్లికొండ నరేష్ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు వచ్చేదాకా పోరాటం ఆగదు

తంగళ్ళపల్లి అక్టోబర్ 18:(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం అందజేశారు.మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బెషరతుగా మద్దతు తెలియజేసి రిజర్వేషన్ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. రిజర్వేషన్స్ వచ్చేంతవరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షుడు



తాళ్లపల్లి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ కోదూరు భాస్కర్ గౌడ్, మొగిలి కరుణాకర్, బాలసాని నరసయ్య, గీసా నరసయ్య, కొత్తపల్లి శ్రీనివాస్ యాదవ్, పూనం తిరుపతి, గుండెల్లి క్రాంతి, సుమన్, గీస కనకయ్య, తుపాకుల సత్తయ్య, బోయ రాజు ,పర్షాములు, తుపాకుల శోభా, గంధం సంపత్ పాల్గొన్నారు.

## అత్యవసర వేళ అన్నపూర్ణ సేవ సంస్థ స్పందన

-- బాధిత కుటుంబానికి భోజనం ఏర్పాటు

వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):
వేములవాడ పట్టణంలో శనివారం చంద్రగిరి శ్రీనివాస్ మృతిచెందగా, అతడి అంత్య క్రియల అనంతరం బాధిత కుటుంబానికి అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ భోజన సహకారం అందించింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి మాట్లాడుతూ దురదృష్టవశాత్తూ ఎవరైనా మరణిస్తే, సహకారం కోసం



ట్రస్ట్ నెంబర్ ను సంప్రదిస్తే బాధిత కుటుంబానికి సకాలంలో భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. అత్యవసర సమయంలో స్పందించిన ట్రస్టుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్ కు అనుగుణంగా చట్ట బద్ధత కల్పించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది

--మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో సకల జనుల సమ్మెను తలపించేలా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా బీసీ సంఘాలు ఇచిన పిలుపు మేరకు అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు కూడా పాల్గొన్నాయి.స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే విధముగా ఇచిన బంద్ పిలుపు విజయవంతం కావడం రిజర్వేషన్ల అమలు ప్రాధాన్యతను తెలుపుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 42 శాతం రిజర్వేషన్ కు అనుగుణంగా చట్ట బద్ధత కల్పించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది.బీ సిల్కు హక్కులు కల్పించేందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని సీ ఏం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని, శాసన మండలి, శాసన సభలో ఏకగ్రీవంగా అన్ని పార్టీలు తీర్మానం చేశాయి.42 శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్ లో చేర్చితే చట్టబద్ధత వస్తుంది.స్థానిక సంస్థల్లో 50 శాతం మించరాదు అని గత ప్రభుత్వం చట్టం రూపొందించిన చట్టం తొలగించడానికి సవరణ చేపట్టి,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టవలసిన అన్నీ



చర్యలు చేపట్టింది. శాసన మండలి, శాసన సభ తీర్మానం చేసి,గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ ఉంది. రాజకీయాలకు అతీతంగా ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకొని బీసీ ఐక్య వేదిక ద్వారా బంద్ కు రాజకీయా పార్టీల మద్దతు కోరడంతో అన్ని మద్దతు ఇస్తున్నాయి.బంద్ విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యక్షముగా పాల్గొన్నారు.బంద్ కు అన్ని వర్గాల వ్యాపారులు సహకరించారు. 42 శాతం రిజర్వేషన్ అమలుకు సంఘీభావం తెలిపి ఆమోదం తెలిపారు. తెలంగాణ సమాజం కుల మతాలకు అతీతంగా బందుకు మద్దతు తెలిపింది. రిజర్వేషన్ అమలు రాజకీయ పార్టీ లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై బాధ్యత ఉంది.బలహీన వర్గాలు సామాజికంగా, ఉపాధి, రాజకీయంగా వెనక బడిన్నారని, డెడికేటెడ్ కమిషన్ ద్వారా నిర్ధారించారు. అన్ని రాజకీయాల పార్టీలు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆమోదం తెలిపాయి.సామాజిక వెనకబడిన వారి హక్కుల కల్పన కు కట్టుబడి ఉన్నామని అన్నారు.42 శాతం రిజర్వేషన్ కల్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్ని రాజకీయ పార్టీలు బంద్ కు అనుకూలంగా స్పందించి బంద్ లో పాల్గొనడం రిజర్వేషన్ అమలుకు ఆమోదం తెలిపాయి.కేంద్ర ప్రభుత్వం రాజకీయ కోణం లో చూడవద్దు. రిజర్వేషన్ అమలుకు చొరవ తీసుకొని 9వ షెడ్యూల్ లో చేర్చాలి.జస్టిస్ ఈశ్వరయ్య చిరంజీవి, జస్టిస్ చంద్ర కుమార్ సలహాలు తిసుకొని, రిజర్వేషన్ అమలుకు చర్యలు చేపట్టాలి.రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం కట్టుబడి అన్ని చర్యలు చేపటింది అని అన్నారు.4

## డాడిస్ రోడ్ స్టిక్కర్ ఆవిష్కరించిన జగిత్యాల పట్టణ సి ఐ కరుణాకర్

--ప్రమాదాలలో అత్యవసర సమయాలలో వాహన దారులకు రక్షణ కవచం

--జగిత్యాల టౌన్ సి.ఐ కరుణాకర్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా లో నూతనంగా ప్రారంభించిన డాడిస్ రోడ్ క్యూ ఆర్ కోడ్ వెహికల్ స్టిక్కర్ ను




టౌన్-2 పోలీస్ స్టేషన్లో పట్టణ సిఐ కరుణాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు.డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు క్యూఆర్ కోడ్ స్టిక్కర్ గురించి వివరిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుం దని తెలిపారు. వాహనాలకు డాడీస్ రోడ్ యాప్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే డాడీస్ రోడ్ యాప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుం దని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు.ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు ,వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు.వివరాలు తెలుసుకున్న పట్టణ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ డాడిస్ రోడ్ యాప్ ఒక అద్భుతమని ఆవిష్కరణ అని గోల్డెన్ అవర్స్ లో అత్యవసర సమయాలలోవాహన దారులకు రక్షణ కవచంల ఉపయోగపడి కాపాడుతుందని ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి జగిత్యాల జిల్లా డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్,కందు కూరి స్వామి లకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ లకు అభినందనలు తెలిపారు.అనుకోని ప్రమాదాల భారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ క్యూఆర్ స్టిక్కర్ ను జిల్లాలో వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు ఉపయోగించు కోవాలనిడ సిఐ కరుణాకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్ పర్వతం సతీష్,పర్వతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కళ్యాణ మండపంకు విరాళాలు

వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):
వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణ మండప నిర్మాణంకు అధ్యక్షులు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి, బింగి మహేష్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం విరాళాల



సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులు 100,000, బుట్టి రమేష్- లావణ్య దంపతులు
100,000 బోనాల శివ-సాగరిక దంపతులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించిన బోనాల శివ, బుట్టి రమేష్ లకు
వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘం కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు కుల బాంధవులు కళ్యాణ మండప నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఐపీఎస్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు....

సుల్తానాబాద్, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి )
సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నూతన వస్త్ర వేషధారణలో రంగవల్లులతో అందంగా అలంకరించి దీపాలు వెలిగించారు.వేడుకలలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ పాల్గొని విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి గెలిచిన సంకేతమని, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,పటాకులు కాల్చేటప్పుడు తగు



జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల కోసం ఎదురుచూపులు..

వైద్యం కోసం ఆరు లక్షలు

కుటుంబ సభ్యులు డబ్బులు లేక ఆవేదన

ముస్తాబాద్: అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన, శివరాత్రి మధు కు.భార్య సువర్ణ ముగ్గురు ఆడపిల్లలు నవ్య,రాణి,ప్రియాంక ఉన్నారు. వారిది వ్యవసాయేతర భూములు కానీ ఎలాంటి ఆస్తులు లేకపోవడంతో భార్య పిల్లలను సాదుకోవడం కోసం గల్ఫ్ దేశం వెళ్ళాడు. కొన్ని నెలలకే ఆరోగ్యం క్షీణించి కోమా స్టేజ్ కి వెళ్లడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలపగా మరో వారం రోజుల్లో అతనిని ఇండియాకు పంపిస్తున్నందున కరీంనగర్ ఆసుపత్రిలో సంప్రదింపులు చేయగా ఐదు నుంచి ఆరు లక్షల



ఖర్చు పెడితే మామూలు స్థితికి వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్యులు తెలపడంతో ఆరు లక్షల రూపాయలు తెచ్చే స్తోమతలు కుటుంబ సభ్యులకు లేనందున ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.కావున ఆ ఆడపిల్లలను దృష్టిలో ఉంచుకొని మానవత దృక్పథంతో ఎవరికి తోచినంత సహాయం వారు చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.
ఫోన్ పే ఆర్ గూగుల్ పే నంబర్లు.9676726753 నాగరాజు. 9705587567 కరెడ్ల రాజకిరణ్ వారిని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు..

## ముస్తాబాద్ లో స్వచ్ఛందంగా బీసీ బందు ప్రశాంతం

బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చేదాకా పోరాడుతాం

మండల బీసీ నాయకులు

ముస్తాబాద్: అక్టోబర్ 18
( ప్రజా జ్యోతి ) రాష్ట్రంలోని బీసీలకు 42% చట్టబద్ధత రిజర్వేషన్ కల్పించాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నాడు బంద్ విజయవంతం చేశారు తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బీసీ నాయకులు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలోనీ అన్ని గ్రామాలలో స్కూల్లో బందుకు పిలుపు నివ్వడం తో స్వచ్ఛందంగా బంధు ప్రకటించారు, బీసీ బందు సంపూర్ణంగా బంద్ కావడం శుభసూచకం అని బీసీ నాయకులు తెలిపారు, ఇందులో భాగంగా వర్తక వ్యాపారాలు, పెట్రోల్ బంకులు, కిరాణా దుకాణాలు,



స్వచ్ఛందంగా పాల్గొని బందును కొనసాగించారు ,బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చేదాకా పోరాటాలు చేయడం కొనసాగుతుందని బీసీ నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు,వివిధ పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

## లలితాపూర్, నిజాయితీ గూడెం లో ఉచిత పశు వైద్య శిబిరం

మానకొండూర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)
మానకొండూర్ మండలంలోని లలితాపూర్, నిజాయితీ గూడెం గ్రామాలలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదేలు యాదవ్ ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువులకు ప్రాణాంతక వ్యాధి అని,పశువులకు జ్వరం రావడం,పాల దిగుబడి తగ్గడం, చివరికి మరణించడం జరుగుతుందని కావున రైతులందరూ తమ పశువులకి గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించడం జరిగింది. మొత్తం 310 పశువులకి గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమం కు మండల పశువైద్యాధికారులు డాక్టర్ అరవింద్ రెడ్డి,డాక్టర్ సుస్మిత నిర్వహించారు. సిబ్బంది మమత, సంధ్య రాణి, పోచయ్య, కనకయ్య,కిరణ్,అనిత వెంకటయ్య,మల్లయ్య, కొమురమ్మ, మరియ, కుమార్ రైతులు పాల్గొన్నారు.





## బీసీ బంద్ కు న్యాయవాదుల మద్దతు

-- బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం

వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):
వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు శనివారం



విధులు బహిష్కరించి, బీసీ బంద్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు తలపెట్టిన రాష్ట్ర బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర జనాభా ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేయడం న్యాయబద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, నాగుల సత్యనారాయణ, కొళ్ల శ్రీనివాస్, కిషోర్ రావు, పర్లపల్లి అంజయ్య, పెంట రాజు, జంగం అంజయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, కనపర్తి రాజశేఖర్, జనార్ధన్, గుడిపల్లి మహేష్, ప్రశాంత్, అజయ్, మల్లేశం మహిళా న్యాయవాది పావని పాల్గొన్నారు.

## బీసీ బంద్ కు కాంగ్రెస్ శ్రేణుల కృషి




వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):
వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో శనివారం తలపెట్టిన బీసీ బంద్ విజయవంతంగా జరగడానికి కాంగ్రెస్ శ్రేణులు కృషి చేశారు.
ఈ సందర్భంగా బొల్లారం గ్రామంలో తెరచివున్న పాఠశాలను బంద్ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలులో భాగంగా బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశానుసారం బంద్ లో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ బి సి బంద్ కార్యక్రమం లో బొల్లారం మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, సుద్దాల కైలాసం, బుర్ర నారాయణ, గొండ రఘుపతి, గోవర్ధన్, బాబు, రాములు, వినోద్ మరియు పవర్ యూత్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ పై ఆందోళన

బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు

ముదిగొండ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రిజర్వేషన్ పై బిజెపి కేంద్ర ప్రభుత్వం విధానాన్ని నిరసనగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల రాష్ట్ర బంద్ పిలుపు మేరకు మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తోట



ధర్మారావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ముదిగొండ ప్రధాన సెంటర్లో ఆందోళన చేపట్టారు. బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ అడ్డుపడుతూ బీసీలకు అన్యాయం చేస్తుందని వెంటనే బీసీలకు 42 రిజర్వేషన్లు చట్టపరంగా అమలు చేయాలని వారు నినాదాలు చేశారు.బీసీల ఐక్యత వర్ధిల్లాలని మారు మోగించారు.
ఈ ఆందోళనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల బీసీ సంఘం నాయకులు, ప్రతిపక్షాలు నాయకుకు పాల్గొని ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన

ముదిగొండ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)
ముదిగొండ మండల బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లపాటి కృష్ణ ఆధ్వర్యంలో బీసీలకు 42 రిజర్వేషన్ అమలు చేయనందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకో తీసుకురావడం కొరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం బందుకు



పిలుపునిచ్చి ముదిగొండ హై స్కూల్ మూసివేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి పసుపులేటి దేవేంద్రం ది బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు జడ్పిటిసి బుల్లెట్ బాబు సేవాదళ్ అధ్యక్షులు జెట్టి వినోద్ మీగడ శ్రీనివాస్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఉసికల రమేష్ ముదిగొండ గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు బొరుగా శ్రీను ముదిగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేందర్
మధిర యూత్ కన్వీనర్ అన్వేష్ ఖమ్మం జిల్లా యూత్ నాయకులు సామినేని రాకేష్ చిరుమర్రి వర్కింగ్ ప్రెసిడెంట్ పరసాగని సైదులు ముదిగొండ మండల నాయకులు ఎస్కె రఫీ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీసీ జేఏసీసంఘం శనివారం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నగరంలోని పలు



ప్రాంతాల్లో పర్యటించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీంచారు.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

## వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలి...

మండల వ్యవసాయ అధికారి ఉమా నాగేష్...

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి
ఖమ్మం రూరల్ మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ఖమ్మం రూరల్ మండలానికి గాను మాన్యువల్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ మరియు పవర్ వీడర్ సబ్సిడీ పై అందుబాటులో



ఉన్నాయి. ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జ రుగుతుంది. కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు సమర్పించు కోవాలని కోరారు. చిన్న, సన్నకారు ,ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడుతుందని తెలిపారు . కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు
ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్, రైతు యొక్క రెండు పాస్ పోర్ట్ ఫోటోలు లతో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించాలని సూచించారు ..

## అన్నవరం పంచారామాలకు సత్తుపల్లి నుండి ప్రత్యేక డీలక్స్ బస్సులు.

కరపత్రాలు విడుదల చేసిన ఎం వి ఐ శ్రీనివాసరావు

సత్తుపల్లి అక్టోబర్18 ప్రజా జ్యోతి

కార్తీక మాసం సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అన్నవరం మరియు పంచారామాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత తెలిపారు. శనివారం డిపో మేనేజర్ కార్యాలయంలో స్థానిక ఎం వి ఐ శ్రీనివాస్ కలిసి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు సత్తుపల్లి నుండి అన్నవరం , పంచారామాలకు డీలక్స్ బస్సు బయలుదేరి కార్తీక సోమవారం పుణ్యక్షేత్రాలకు చేరుకుంటుందని అన్నారు. అన్నవరం పెద్దలకు చార్జి రూ ..570 రూపాయలు, పిల్లలకు చార్జి రూ..330 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. (ఒకవైపు మాత్రమే). పంచారామాలకు పెద్దలకు చార్జి 1500 రూపాయలు ,పిల్లలకు చార్జి 770 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె వివరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 4న కూడా డీలక్స్ బస్సులు నడుపుతున్నట్టు ఆమె తెలిపారు. 30 మంది భక్తులు ఎవరైనా ఉన్నట్లయితే వారికి ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వివరించారు.



ప్రయాణికులే దైవంగా భావించి ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి డిపో నుండి అన్నవరం, పంచారామాలు అయిన పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు.సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులు ఈ సదా అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని,ఈ సందర్భంగా ఆమె భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ రాములు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం వైద్య కళాశాలలో నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని,ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు.వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు.కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని,అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు.వైద్య కోర్సుల్లో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు.అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్ లిస్ట్





మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని,ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు.ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు.మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు.రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగను మనం జరుపు కుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగ లాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు.విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.శంకర్,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్,డా.రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత,డా.సృజన,డా.వేణు, డా. కిరణ్ కుమార్,డా.రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల బంద్ విజయవంతం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ శనివారం టేకులపల్లి మండలంలో విజయవంతమైంది.

టేకులపల్లి,అక్టోబర్18,ప్రజాజ్యోతి:
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ శనివారం టేకులపల్లి మండలంలో విజయవంతమైంది.బీసీ ఐక్యవేదిక నాయకులు బీసీల రాష్ట్ర బంద్ ను నిరసన ర్యాలీను టేకులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుంచి బోడ్ క్రాస్ రోడ్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాపార వాణిజ్య సంస్థలు, హోటల్లు స్వచ్ఛందంగా మూసి ఉంచారు. ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ని సుప్రీంకోర్టు, హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని, అభివృద్ధి నిరోధకమని,వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు. బిసి రిజర్వేషన్ కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కోరం సురేందర్, బేతంపూడి




సోసైటి చైర్మన్ లక్కినేని సురేందర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బానోత్ ఊక్లా, కల్తి వెంకటేశ్వర్లు, జరుపుల సుందర్, హర్ష్య బీఆర్ఎస్ నాయకులు బొమ్మర వరప్రసాద్. బోడ బాలు, కాంగ్రెస్ నాయకుడు రెడ్యానాయక్, బీజేపీ నాయకుడు తేజావత్ శంభు, సీపీఐ మండల కార్యదర్శి రాంచందర్, తెలుగుదేశం పార్టీ నాయకుడు గుడిపూడి మోహన్ రావు, ఎల్హెచ్పీహెచ్ నాయకుడు భూక్య లాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు నల్లగట్ల వెంకన్న, మెంతన ప్రభాకర్, బీసీ సంఘాల నాయకులు ధర్మపురి వీరబ్రహ్మాచారి, తౌడోజు భిక్షమయ్య, నర్సింగ్ లక్ష్మయ్య, మావునూరి రమేశ్, చిర్రా వెంకటయ్య, గాడెపల్లి రాములు, కటుకోజ్వల సురేశ్, వాసల తిరుపతి, దామోదర్, గుండా నర్సింహరావు, అంబాల బాబు, ఆరేళ్ల కుమార్, గాడేపల్లి వెంకన్న పాల్గొన్నారు.

## గ్రామస్తులే మార్గాన్ని మేమే మమ్మల్ని కాపాడుకున్నాం

పినపాక,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):

పినపాక మండలంలోని బయ్యారం క్రాస్‌రోడ్ వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలు స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న నేపథ్యంలో, అధికారులు నిర్లక్ష్యం వహించగా గ్రామస్థులే స్వయంగా రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించారు.
ఈ విషయం తెలుసుకున్న వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపాల్, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుంతల్లో కాంక్రీట్ పోసి రహదారిని మరమ్మతు చేశారు. వీరితో పాటు బయ్యారం, భూపాలపట్నం గ్రామపంచాయతీ కార్మికులు కూడా స్వచ్ఛందంగా పాల్గొన్నారు.
ఇటీవల ఈ ప్రాంతంలో అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించాయని, వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని తంద్రీకొట్టుతూ, ప్రజలే చొరవ తీసుకుని రోడ్డును బాగుచేసిన తీరుపై పలువురు అభినందనలు తెలిపారు.





## బీసీ రిజర్వేషన్లపై సిపిఐ చేపట్టిన బంద్ విజయవంతం..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:
42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఏదులాపురం మున్సిపాలిటీ సిపిఐ ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్డులో శనివారం చేపట్టిన బంద్ విజయవంతం అయ్యింది.తొలుత సిపిఐ శ్రేణులు అక్కడి సెంట్రల్ బ్యాంక్, ఎస్బిఐ బ్యాంకులను స్వచ్ఛందంగా బంద్ చేపించారు. అనంతరం అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై ర్యాలీగా వెళ్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఎదులాపురం మున్సిపాలిటీ, తహసిల్దార్ కార్యాలయం తో పాటు పలు ప్రైవేట్



కార్యాలయాలను బంద్ చేపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు లగిశెట్టి, రమేష్ బియ్యాల రాజు, అక్కినపల్లి కరుణాచారి, దేవయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఘనపరపు ఉపేందర్, సభ్యుడు మిరియాల నరుణ్ తేజ్, ఏఐఎస్ఎఫ్ సభ్యుడు అభిరాం రెడ్డి, సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ రెబ్బగోండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పట్ల బిజెపి పార్టీకి చిత్త శుద్ధి లేదు:అఖిపక్షం నాయకులు

జూలూరుపాడు అక్టోబర్ 18 ప్రజా జ్యోతి
బీసీల రిజర్వేషన్ అమలు పరచాలంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బందుకు బీసీ నాయకులు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగింది వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందుకు సహకరించారు బందులో అఖిలపక్షం నాయకులు సి కాంగ్రెస్ సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రజాపంద తో పాటు టిఆర్ఎస్ తెలుగుదేశం పార్టీలు మద్దతు పలికాయి. ప్రధాన రహదారిపై ర్యాలీగా బయలుదేరిన నాయకులు బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు 42 శాతం



రిజర్వేషన్ అమలు పరచాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని నినాదాలు చేశారు అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం నాయకులు మాట్లాడుతూ బిజెపి రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తుందని బీసీలకు మద్దతు ఇస్తున్నామని చెబుతూనే 42 శాతం బిల్లును అడ్డుకుంటుందని చిత్తశుద్ధి ఉంటే మోడీని ఒప్పించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఎప్పటికైనా మోడీ బీసీల పట్ల చిత్తశుద్ధిని ప్రదర్శించి 42 శాతం బిల్లును అమలు పరచాలని అన్నారు కార్యక్రమంలో నాయకులు మంగీలాల్ నాయక్ గుండిపిన్నివెంకటేశ్వర్లు యాస నరేష్ ఎదులాపురం గోపాలరావు అల్లాడి నరసింహ. రామకృష్ణ నాయుడు రోకటి బాబు రోకటి రమేష్ రామ్ శెట్టి రాంబాబు . షేక్ చాంద్ ముదిగొండ కోటేశ్వరరావు బండ్ల వెంకట్. తదితరులు పాల్గొన్నారు.

## జానంపేటలో మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బియ్యం వితరణ

పినపాక, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలానికి చెందిన జానంపేట పంచాయతీ కొత్తగుంపు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పానుగంటి నర్సిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆర్థిక సహాయం అందించింది.
పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, దశదినకర్మల కోసం నర్సిరెడ్డి కుటుంబానికి బియ్యం వితరణగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మృతుని కుమారుడు పిచ్చి రెడ్డిని పరామర్శించి, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పారు.



ఈ కార్యక్రమంలో పేరం వెంకటేశ్వర్లు, దాట్ల రాజేష్, సాయి సురేష్, పోలిశెట్టి హరీష్, సుతారపు వీరన్న, జరుపుల రాము, పొనుగోడు చందర్ రావు, పడాల రాము, అత్తే లక్ష్మీనారాయణ, బిక్కం నరసింహా రావు, కబ్బాకు రమేష్, సింహాద్రి మనోజ్, దగ్గర నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నాయనమ్మకు తలకొరివి పెట్టిన మనవరాలు

టేకులపల్లి,అక్టోబర్18, ప్రజాజ్యోతి : నాయనమ్మకు తలకొరివిపెట్టిన మనవరాలు.. ఈ సంఘటన టేకులపల్లి మండలం బోడు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బోడు గ్రామానికి చెందిన అడపా వీరమ్మ అనే మహిళా అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఆమె భర్త మంగయ్య కొన్నేళ్ల క్రితమే మృతి చెందారు. వారికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు చంద్రశేఖర్ నాలుగేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నాయనమ్మ వీరమ్మ అంత్యక్రియలు బోడులో నిర్వహించారు. తలకొరివి పెట్టేందుకు ఉన్న ఒక్క కుమారుడు మృతి చెందడంతో ఎనిమిదేళ్ల మనవరాలు నరసింహ ప్రియా తన తల్లి మల్లిక వెంట ఉండగా,నాయనమ్మకు తలకొరివి పెట్టింది.చిన్న వయస్సులో పెద్ద భారం మోయడం చూసి అక్కడికి వచ్చిన గ్రామస్తులు కన్నీరు పెట్టుకున్నారు.



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో
# కొనుగోళ్ల జోరు

మొదటిపేజీ తరువాయి..

కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.



సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# తాడిచెర్ల హెచ్ పి పెట్రోలు బంకు నిర్వాకం: వినియోగదారులకు కుచ్చు టోపి

మల్హర్, ప్రజాజ్యోతి అక్టోబర్ 18 : తాడిచెర్ల హెచ్ పి పెట్రోలు బంకులో




ఘరాన మోసం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే శనివారం ఉదయం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన లింగంపల్లి నర్సింగరావు రూ 640 రూపాయల పెట్రోలు తన ద్విచక్ర వాహనంలో కొట్టించుకునేందుకు ముందుగానే బంక్ సిబ్బందికి డబ్బులు చెల్లించగా పెట్రోల్ కొట్టించేందుకు పెట్రోల్ గన్ ఆన్ ను ట్యాపరింగ్ చేస్తూ రూ 170 నుండి డిసిప్లే రీడింగ్ మీటర్ కొనసాగుతన్నట్లు వినియోగదారుడు గమనించి ప్రశ్నించి నిలదీయగా వినియోగదారుడు చెల్లించిన రూ 640 రూపాయల పెట్రోలు కు బదులు రూ 780 రూపాయల పెట్రోల్ కొట్టినట్లు రీడింగ్ ప్లే అయింది. ఈ తతంగం అంత క్షణాల్లోనే జరిగినట్లుగా వినియోగదారైన నర్సింగ రావు వాపోయారు.

ఇదే వినియోగదారుడు గత వారం రోజుల క్రితం తన ట్రాక్టర్లో రూ 2000 రూపాయల డీజిల్ కొట్టించుకోగా తక్కువ డీజిల్ తో మోసపోయినట్లు గమనించి అప్రమత్తంగా వ్యవహరించడంతో ఈ ఘరాన మోసం బట్టబయలు అయినట్లు వినియోగదారుడు పేర్కొంటున్నాడు. ఈ విషయం పై వినియోగదారుడు బంక్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగడంతో వినియోగదారునికి బంక్ యజమాని ఫోన్ చేసి పొరపాటు జరిగింది నీ డబ్బులు నీకు తిరిగి చెల్లిస్తామని బుకాయించినట్లు తెలిసింది. అక్కడే ఉన్న మిగత వినియోగదారులు సైతం పెట్రోలు నాణ్యత లేదంటూ పెట్రోలు నాణ్యత పరిక్షించే ఫిల్టర్ పేపర్ ను అడుగగా ఫిల్టర్ పేపర్ లేదు ఎవరికి




చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దబాయించడం కొసమెరుపు. దీంతో వినియోగదారులు బంక్ లో కనీస సౌకర్యాలు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలు పాటించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పర్యవేక్షణ చేసే నాథుడే లేడంటూ వినియోగదారులు వాపోతున్నారు. కాగా ఇదే హెచ్ పి పెట్రోలు బంకులో గతంలో ఓ వినియోగదారుడు బాటిల్ లో పెట్రోలు కొట్టించుకోగా పెట్రోలు కు బదులు నీళ్లు కలిసిన పెట్రోలు రావడం గతంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయం పై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని ఫోన్లో సంప్రదించగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..



మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో
# బండి పర్యటన

మొదటిపేజీ తరువాయి..

వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది ప్రజలు నిరాశ్రయుల య్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సముూరాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మస్తాలా, నబీ నగర్, బరై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు.



ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు ద్రుశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచుక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన ద్రుశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే 'ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు.ఈ సందర్భంగా గురుచుర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోడీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన పంజాబ్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం విడుదల చేసినట్లు తెలిపారు.ఇవిగాకుండా రూ.1200 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు సైతం రాష్ట్రం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్థి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోడీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు ఆధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మోడీ ఆదేశాల మేరకు ఆ భరోసా ఇచ్చేందుకే తాను పంజాబ్ కు విచ్చేసినట్లు వివరించారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967